జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php



ప్రజాపాలన

నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?

మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది

వివరాలకు సంప్రదించండి 8886022523



సంపుటి 7 సంచిక 121 | హైదరాబాద్, జులై 15 శనివారం 2023 | 8 పేజీలు | వెల : 5.00


# కృష్ణా పరివాహక ప్రాంతం ప్రశ్నార్ధకం..!

## అడుగంటిన జూరాల

హైదరాబాద్, : దక్షిణ తెలంగాణకు జీవధార కృష్ణానది ప్రవాహాలు క్రమేణ తగ్గిపోతున్నాయి. వర్షాకాలం ప్రారంభమై నెలగడుస్తున్నా వరుణుడు కనికరించకపోవడంతో పరివాహక ప్రాంతాల్లోని జలాశయాల్లో క్రమేణ నీటి జాడలు కనుమరుగవుతున్నాయి. గత సంవత్సరం జూలైలో ముంచెత్తిన కృష్ణా నది ప్రస్తుతం మూగబోయింది. 2002, 2003, 2015, 2016లో కృష్ణపరివాహక ప్రాంతాల్లో కరువు పరిస్థితి నెలకొనడంతో పంటల దిగుబడి తగ్గడంతో పాటుగా రైతులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ప్రసుతం అదే పరిస్థితి పునరావృతం అయ్యింది. ఉత్తరతెలంగాణలో పరిస్థితి భిన్నంగా ఉంది. వర్షాబావ పరిస్థితులున్నప్పటికీ కాళేశ్వరం జలాలతో చెరువులు,కుంటలు, శ్రీరాంసాగర్ తదితర జలాశయాలకు నీటి సరఫరాఉండటంతో ఎక్కడికక్కడ పంటలు వేస్తున్నారు.అయితే కృష్ణా పరివాహక ప్రాంతాల్లో పాలమూరు ప్రాజెక్టు పెండింగ్ లో పడటంతో నీటి నిల్వసామర్థ్యం కరువై జలాశయాల్లో నీరు అడుగంటుంతుంది. కృష్ణానది ఉపనదుల పరిస్థితి కూడా ఆశాజనకంగా లేదు. ప్రధానంగా భీమా, డిండీ, మూసీ, హాలియా, పాలేరు, మున్నేరు నదుల ప్రవాహం తగ్గడంతో వీటి ఆధారంగా ఉన్న



జలాశయాల నీటినిల్వలు తగ్గిపోతున్నాయి. కృష్ణా నది కర్ణాటక దాటిన అనంతరం తెలంగాణలోని మొదటి ప్రాజెక్టు జూరాల ఉన్నప్పటికీ ఈ ప్రాజెక్టు నీటి సామర్థ్యం తక్కువగా ఉంది. ఆతర్వాత నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టులు కీలకంగా ఉన్నప్పటికీ ఈ ప్రాజెక్టుల్లో నీటినిల్వలు రోజురోజుకు తగ్గిపోతున్నాయి. వర్షాలు కురువకపోవడంతో పాటుగా వాతావరణంలోని వేడితో ఆవిరినష్టాలతో ఈ ప్రాజెక్టులు తల్లడిల్లుతున్నాయి. మహారాష్ట్ర, కర్ణాటకలో భారీ వర్షాలు కురిస్తే ఆ ప్రవాహం ఆల్మటికి చేరుకుని ఆల్మట్టి నిండగానే ఆనీరు కృష్ణలో చేరి మహబూబ్ నగర్ జిల్లాలోని తంగిడి నుంచి రాష్ట్రానికి చేరుకుంటుంది. అక్కడినుంచి ప్రవహిస్తూ ప్రాజెక్టులను నింపుకుంటూ సాగే కృష్ణమ్మ ప్రవాహం వరుణుడి కరుణపైనే ఆధారపడి ఉంటుంది. ఆల్మట్టి 1705 ఫీట్ల ఏఫ్ఆర్ఎల్ ఉండాల్సి ఉండగా ప్రస్తుతం 1697.11 ఉంది. అలాగే ప్రాజెక్టులో నీటి సామర్థ్యం 129.72 టీఎంసీలు ఉండాల్సి ఉండగా ప్రస్తుతం 106.10ఉంది. ఈ ప్రాజెక్టు నిండితేనే కానీ తెలంగాణలోకి వరదలు వచ్చే అవకాశాలున్నాయి. లేదంటే కురిసే వర్షాలపైనే ఆధారపడాల్సి ఉంటుంది.జూరాలలో 9.66 టీఎంసీల నీటి నిల్వసామర్ధ్యం ఉన్నప్పటికీ ప్రస్తుతం కేవలం 3.60 టీఎంసీలు, శ్రీశైలంలో 215 టీఎంసీలకు నీటి నిల్వలో ప్రస్తుతం కేవలం 182.02 టీఎంసీలకు చేరుకుంది.


(మిగతా 5లో..)


# ఆత్మహత్యలకు హాట్ స్పాట్..

## దుర్గం చెరువులో పాయల్ మృతదేహం లభ్యం..



హైదరాబాద్: సైట్ సీయింగ్‌కు అందాల స్పాట్.. ఇప్పుడు ఆత్మహత్యలకు హాట్ స్పాట్. దుర్గంచెరువు ఏ సూసైడ్ స్పాట్ అన్నట్టు మారింది పరిస్థితి. చెరువు చుట్టూ 70 సీసీ కెమెరాలు.. కేబుల్ బ్రిడ్జ్ మీద 24 గంటల పోలీస్ పహారా ఉంటుంది. అయినా ఇక్కడ ఆత్మహత్యలకు అడ్డుకట్ట వేయలేకపోతున్నారు పోలీసులు. అత్యాధునిక టెక్నాలజీతో.. హైదరాబాద్‌కు తలమానికంగా నిర్మించిన దుర్గం చెరువు కేబుల్ బ్రిడ్జి ఆత్మహత్యలకు కేంద్రంగా మారుతోంది. 2020లో ప్రారంభమైన కేబుల్ బ్రిడ్జిపై ఇప్పటిదాకా 30మంది సూసైడ్ చేసుకున్నారు. లేటెస్ట్‌గా పాయల్ అనే యువతి ఆత్మహత్య చేసుకుంది. గురువారం పాయల్ (17) కేబుల్ బ్రిడ్జిపై నుంచి దుర్గం చెరువులోకి దూకింది. నిన్నటి నుంచి ఆమె కోసం గాలించగా.. శుక్రవారం మృతదేహం లభ్యమైంది. కర్ణాటకలోని గుల్బర్గాకు చెందిన పాయల్ సూసైడ్‌కి ప్రేమ వ్యవహారం కారణమని పోలీసులు పేర్కొన్నారు. ఆమె స్నేహితురాలి ఫిర్యాదుతో హైదరాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. బ్రిడ్జిపై పోలీస్ పెట్రోలింగ్.. సీసీ కెమెరాలు ఉన్నాయి.. అయినా సూసైడ్ చేసుకునే వారిని నియంత్రించలేకపోవడం ఆందోళన కలిగిస్తోంది. ఎంతోమంది నగరవాసులు, పర్యాటకులు వచ్చే అందమైన కేబుల్ బ్రిడ్జిపై మరింత నిఘా పెంచాలనే డిమాండ్ వినిపిస్తోంది. మూడు నెలల క్రితమే పాయల్ హైదరాబాద్‌కు వచ్చిందన్నారు ఆమె తండ్రి. ముందు రోజే రాత్రే ఆమెతో మాట్లాడామని, ఆత్మహత్య చేసుకుంటుందని ఏమాత్రం అనుమానం వచ్చినా ఆగమేఘాల మీద వచ్చి కాపాడుకునేవాళ్లమని పాయల్ తండ్రి వాపోతున్నారు.

# చంద్రయాన్-3 ప్రయోగం విజయవంతం..

## హర్షం వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్



హైదరాబాద్ : శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుంచి నిర్వహించిన చంద్రయాన్-3 ప్రయోగం విజయవంతమైంది. చంద్రయాన్-3ని ఇస్రో విజయవంతంగా అంతరిక్ష కక్ష్యలోకి ప్రవేశపెట్టడం పట్ల ముఖ్యమంత్రి కేసీఆర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఇస్రో చైర్మన్, శాస్త్రవేత్తలు, ఇతర సాంకేతిక సిబ్బందిని అభినందిస్తూ ముఖ్యమంత్రి శుభాకాంక్షలు తెలిపారు. చంద్రయాన్ 3 విజయవంతం కావడం ద్వారా భారత అంతరిక్ష పరిశోధన రంగం.. కీలక మైలురాయిని దాటిందని సీఎం అన్నారు. ఇస్రో మరో రికార్డు సృష్టించిన సంగతి తెలిసిందే. చంద్రుడి దిశగా చంద్రయాన్-3 పయనమైంది. శ్రీహరికోటలోని సతీశ్ ధావన్ సెంటర్ నుంచి ఇవాళ ఎల్‌వీఎం3 ఎం4 రాకెట్ నింగిలోకి దూసుకువెళ్లింది. చంద్రయాన్ స్పేస్‌క్రాఫ్ట్‌ను ఆ రాకెట్ మోసుకువెళ్లింది. ఇవాళ మధ్యాహ్నం 2.35 నిమిషాలకు రాకెట్ గాలిలోకి ఎగిరింది. ఆ తర్వాత అన్ని దశల్లోనూ ఆ రాకెట్ బూస్టర్లు సక్రమంగా మండాయి. ల్యాండర్, రోవర్‌తో చంద్రయాన్-3 వెళ్తోంది. ఆగస్టు 23వ తేదీన చంద్రుడిపై ఆ ల్యాండర్ దిగే అవకాశాలు ఉన్నాయి. చంద్రుడి ఉపరితలాన్ని అధ్యయనం చేసేందుకు పేలోడ్‌లో ప్రత్యేక పరికరాన్ని పంపుతున్నారు.

# హైదరాబాద్ కలెక్టర్‌గా అనుదీప్ దురిశెట్టి

## రాష్ట్రంలో భారీగా ఐఏఎస్‌ల బదిలీలు




హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో భారీగా ఐఏఎస్ అధికారుల బదిలీలు చేపట్టింది. అదేవిధంగా వెయిటింగ్‌లో ఉన్న పలువురు ఐఏఎస్ అధికారులకు పోస్టింగ్‌లు కూడా ఇచ్చింది. ఈ బదిలీలు, పోస్టింగుల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 31 మంది ఐఏఎస్ అధికారులు నూతన బాధ్యతలు చేపట్టబోతున్నారు. 1990 బ్యాచ్‌కు సీనియర్ ఐఏఎస్ అధికారి డాక్టర్ శశాంక్ గోయల్‌ను మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ డైరెక్టర్ జనరల్‌గా నియమించారు. అదేవిధంగా యువజన సర్వీసులు, పర్యాటక శాఖ ముఖ్యకార్యదర్శిగా శైలజా రామయ్యర్, ఆయుష్ డైరెక్టర్‌గా దాసరి హరిచందన, కాలుష్య నియంత్రణ మండలి సభ్య కార్యదర్శిగా కృష్ణ ఆదిత్య నియమితులయ్యారు.ఇక తెలంగాణ స్టేట్ ఫుడ్స్ మేనేజింగ్ డైరెక్టర్‌గా సంగీత సత్యనారాయణ, భద్రాచలం ఐటీడీఏ పీవోగా ప్రతీక్ జైన్, సెర్ప్ సీఈవోగా పాట్రు గౌతమ్, గురుకుల విద్యాసంస్థల సొసైటీ కార్యదర్శిగా నవీన్ నికోలస్, నిజామాబాద్ మున్సిపల్ కమిషనర్‌గా మంద మకరందు, ములుగు కలెక్టర్‌గా ఐలా త్రిపాఠి, పెద్దపల్లి జిల్లా కలెక్టర్‌గా ముజమిల్ ఖాన్, ఆర్థిక శాఖ సంయుక్త కార్యదర్శిగా కె. హరితను నియమించారు.హస్త కళల అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్‌గా అలగు వర్షిణి, క్రీడల డైరెక్టర్‌గా కొర్రా లక్ష్మి, ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ డైరెక్టర్‌గా హైమావతి, పర్యాటక శాఖ డైరెక్టర్‌గా కే నిఖిల, వ్యవసాయ శాఖ ఉప కార్యదర్శిగా సత్య శారదాదేవి, జీహెచ్‌ఎంసీ అదనపు కమిషనర్‌గా స్నేహ శబారిష్, భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్‌గా ప్రియాంక ఆల, మహబూబ్‌నగర్ అదనపు కలెక్టర్‌గా వెంకటేశ్ ధోత్రే నియమితులయ్యారు.

# బీజేపీ ఈ దేశాన్ని ఏం చేయాలనుకుంటోంది..



హైదరాబాద్: దేశవ్యాప్తంగా ఉమ్మడి పౌరస్మృతి (యూనిఫాం సివిల్ కోడ్) పై మరోసారి చర్చ జరుగుతోంది. పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో యూసీసీ బిల్లు ప్రవేశపెట్టడానికి బీజేపీ రెడీ అవుతోంది. ఈ నేపథ్యంలో.. యూనిఫాం సివిల్ కోడ్ పై మజ్లిస్ అధినేత అసదుద్దీన్ ఒవైసీ ఘాటుగా స్పందించారు. ఎన్నికల సమయంలో ఉమ్మడి పౌరస్మృతి అంశాన్ని తెరపైకి తెచ్చి రాజకీయంగా లబ్ధి పొందాలని చూస్తున్నారంటూ విమర్శించారు. లోక్ సభ ఎలక్షన్స్ కు ముందు UCCని పొలిటికల్ ఎక్సర్సైజ్ లాగా బీజేపీ యూజ్ చేస్తుందని.. దీంతో లబ్ధి పొందాలని చూస్తోందని ఒవైసీ ఆరోపించారు. భారత దేశంలో UCC అవసరమే లేదని.. 21లా కమిషన్ చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. బీజేపీ ఈ దేశాన్ని ఏమి చేయాలనుకుంటుదంటూ ప్రశ్నించారు. బీజేపీ ఒక కన్నుతో మాత్రమే చూస్తుందని చురకలంటిచారు. దీంతోపాటు అసదుద్దీన్ ఒవైసీ కేరళ గవర్నర్ పై కూడా విమర్శలు గుప్పించారు. గవర్నర్ కేంద్రానికి సపోర్ట్ చేస్తా అంటే బీజేపీ కండువా కప్పుకోవాలని సూచించారు. ఇటీవల సీఎం కేసీఆర్ ని కలిసి ఉమ్మడి పౌరస్మృతిపై చర్చించామన్నారు. UCC ని వ్యతిరేకిస్తామని కేసీఆర్ అన్నారని తెలిపారు. త్వరలో ఏపీ సీఎం జగన్ ని కలుస్తానని.. ఇప్పటికే YCP ఎంపి మిథున్ రెడ్డికి ఫోన్ చేసి UCC పై చర్చించినట్లు తెలిపారు. ఇక ఉమ్మడి పౌరస్మృతి విషయంలో ఆప్ వ్యవహార శైలి భిన్నంగా ఉందని అసదుద్దీన్ మండిపడ్డారు. ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ UCCకి సపోర్ట్ చేస్తే.. అదే ఆప్ పంజాబ్ ముఖ్యమంత్రి UCCకి వ్యతిరేకంగా ఉన్నారని తెలిపారు. UCC విషయంలో కాంగ్రెస్ స్టాండ్ ఏమి లేదని.. ఈ వ్యవహారంలో హస్తం పార్టీ మౌనంగా ఉందని అసదుద్దీన్ పేర్కొన్నారు.




## ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులుగా అశోక్..



తల్లాడ, జులై 14 (ప్రజా పాలన న్యూస్): మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఖమ్మం జిల్లా తల్లాడ మండలం గొల్లగూడెం గ్రామానికి చెందిన గొల్లమందల అశోక్ నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం ఆ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ నుండి నియామకపు ఉత్తర్వులు వెలువడ్డాయి. అశోక్ గతంలో ఎంఎస్ఎఫ్ లో పనిచేశారు. ఈ పదవి రావడం పట్ల జాతీయ కోర్ కమిటీ సభ్యులు వెంకటేశ్వరరావు మాదిగ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని అందించిన: బిజెపి



శంకరపట్నం జూలై 14 ప్రజాపాలన రిపోర్టర్: శంకరపట్నం మండల కేంద్రంలో శుక్రవారం బిజెపి ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు కనకం సాగర్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఈ రాష్ట్ర ప్రభుత్వ%శీ% దళితులకు దళిత బంధు ద్వారా 10 లక్షల వెంటనే వర్తింపజేయాలని, అలాగే అర్హులైన దళితులందరికీ డబుల్ బెడ్ రూములు వెంటనే కేటాయించాలని, డప్పు కార్మికులకు, చెప్పు కార్మికులకు రూ. 5000 పెన్షన్ వర్తింపజేయాలని కోరుతూ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గ ఇంచార్జి గడ్డం నాగరాజ్, మండలాధ్యక్షుడు ఎనుగుల అనిల్, మండల నాయకులు బిజిలి సారయ్య, దాసరపు నరేందర్ తధితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలి



మంచిర్యాల టౌన్, జూలై 14, ప్రజాపాలన: సింగరేణి సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేసి వారి సమస్యలను పరిష్కరించాలని ఎస్.సి.కె.ఎస్ బెల్లంపల్లి రీజినల్ కార్యదర్శి దూలం శ్రీనివాస్ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ లు అన్నారు. శుక్రవారం జిల్లా లోని సింగరేణి కాంట్రాక్టు కార్మికులు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం కార్యాలయ ఎ ఒ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో అతి పెద్ద రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థ సింగరేణిలో నేడు 25 వేల మంది కాంట్రాక్టు కార్మికులు పనిచేస్తున్నారు బొగ్గు ఉత్పత్తిలో సింగరేణి సాధిస్తున్న లాభాలలో సంస్థ అభివృద్ధిలో కాంట్రాక్టు కార్మికుల శ్రమ కష్టం ఉన్నాయని అన్నారు. ఈరోజు కాంట్రాక్టు కార్మికులు లేకుంటే సింగరేణి ఒక్కరోజు కూడా నడవలేని పరిస్థితి సింగరేణిలో లాభాలకు మూలమైన కాంట్రాక్టు కార్మికులు నేడు వేతనాల పెరుగుదల కోసం వివిధ రూపాలలో పోరాటాలు చేస్తూ చివరకు 2022 సెప్టెంబర్ లో 18 రోజుల సమ్మె చేస్తే దిగివచ్చిన యాజమాన్యం లేబర్ అధికారుల సమక్షంలో 12 డిమాండ్లపై అగ్రిమెంట్ చేసుకోవడం జరిగిందని గుర్తు చేశారు. పూర్తి స్థాయిలో నేటి వరకు అగ్రిమెంట్ ను అమలు చేయడం లేదని కార్మికులు పొందవలసిన కనీస సౌకర్యాలు చట్టబద్ధ హక్కులు పని భద్రత వైద్య సౌకర్యం వంటివి అమలులో నిర్లక్ష్యం జరుగుతుందని వాపోయారు. రాష్ట్ర ప్రభుత్వం ఏదైతే జీవో నెంబర్ 22 విడుదల చేసిందో దాన్ని వెంటనే గెజిట్ చేయకుంటే రాబోయే రోజుల్లో పాలకులు ఎవరిని కూడా కార్మికుల అడ్డాల్లోకి గానీ వ నివాస ప్రాంతాలలోకి గాని రాకుండా కార్మికులే అడ్డుకుంటారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి గట్టు మహేందర్ ఏరియా కార్యదర్శి కట్ల కళ ఏరియా కార్యదర్శి లచ్చన్న సమ్మయ్య ప్రేరేకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం బీసీ గణన చేపట్టాలి



మంచిర్యాల టౌన్, జూలై 14, ప్రజాపాలన: కేంద్ర ప్రభుత్వం బీసీ గణన చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఐబి చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర బీసీ సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో శుక్రవారం అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్వరలో కేంద్ర ప్రభుత్వం చేపట్టబోయే జన గణనలో బీసీ గణన కూడా చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ గుమ్ముల శ్రీనివాస్ కో కన్వీనర్ సంగం లక్ష్మణ్ నాయకులు గజలి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి.. 9వ రోజు దీక్షలో "బిక్షాటన చేస్తూ నిరసన"



ఆసిఫాబాద్ జిల్లా జూలై 14 (ప్రజాపాలన, ప్రతినిధి) : గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని గత తొమ్మిది రోజులుగా జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ ఎదుట దీక్షలు చేస్తున్న స్పందన లేకపోవడంతో ప్రభుత్వం తీరును నిరసిస్తూ శుక్రవారం పట్టణంలోని పలు వీధులలో తిరుగుతూ "బిక్షాటన చేసి నిరసన తెలిపారు". ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు అమలు చేయాలని, పిఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత, మరణించిన కార్మికునికి రూ 10 లక్షల ఇన్సూరెన్స్ కల్పించాలని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, కేటగిరి వైజ్ గా వేతనం చెల్లించాలని, తదితర డిమాండ్లతో సమ్మె చేస్తున్న "రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడంతో "భిక్షాటన చేసి నిరసన, తెలపడం జరిగిందన్నారు". ప్రభుత్వం స్పందించి కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి రాజేందర్, కార్మికులు రాజు, సమ్మయ్య, శంకర్, మహేష్, సాబీర్, కైలాస్, యమునా భాయ్, పద్మ,తదితరులు పాల్గొన్నారు.

## ఎస్పీఎం కాంట్రాక్ట్ కార్మికులను మోసం చేస్తున్న కేంద్ర,రాష్ట్ర, ప్రభుత్వాలు




ఆసిఫాబాద్ జిల్లా జులై 14 (ప్రజాపాలన,ప్రతినిధి) : జిల్లాలోని కాగజ్ నగర్ ఎస్పీఎం లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మోసం చేస్తున్నాయని, జీవో నెంబర్ 11ను వెంటనే సవరించి కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలని, శుక్రవారం సిఐటియు, కెవిపిఎస్,జిల్లా నాయకులు,జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావుకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ముంజం ఆనంద్ కుమార్, జాదవ్ రాజేందర్, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం దినకర్ లు,మాట్లాడుతూ కాగజ్ నగర్, ఎస్పిఎం లో జీవో 11 అమలు అవుతుందని, అది కూడా పూర్తిస్థాయిలో అమలు కావడం లేదన్నారు. ఒక్కో విభాగంలో ఒక్కో విధంగా చెల్లిస్తున్నారని, కార్మికుల నైపుణ్యతను గుర్తించకుండా అందరికీ ఒకేలాగా అన్ స్కిల్డ్ వేతనాలు రూ 437,78 పైసలు చెల్లిస్తున్నారని, కాబట్టి తక్షణమే జీవో నెంబర్ 11 సవరించి జీవో నెంబర్ 22 లో ఉన్న విధంగా అన్ స్కిల్ కార్మికునికి రూ 20,803, రోజుకు 800 అమలు చేయాలని కోరుతూ నేడు జిల్లా కలెక్టర్కు వినతిపత్రం అందించడం జరిగిందన్నారు. కాంట్రాక్ట్, అసంఘటిత రంగ కార్మికులకు వేతనాలు పెంచకుండా కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని బీఆర్ఎస్ ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ప్రస్తుతం ఎస్పీఎం కాంట్రాక్ట్ కార్మికులకు అమలవుతున్న జీవో నెంబర్ 11, గత 11 సం,లుగా తెలంగాణ వచ్చిన తర్వాత ప్రభుత్వం జీవోను సవరించడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఐదు జీవోలను గెజిట్ చేసి అమలు చేయాలని జీవోల11తో సహా అన్ని రకాల జీవో లను సవరించి, నూతన జీవోలను విడుదల చేయాలని కోరారు.

## ఖేడ్ లో మెదక్ పిఆర్ ఎస్.ఇ. పర్యటన



హైదరాబాద్ 14 జులై ప్రజాపాలన: మెదక్ రీజియన్ పంచాయతీ రాజ్ సూపరింటెండింగ్ ఇంజనీర్ నారాయణ్ ఖేడ్ నియోజకవర్గ పరిధిలోని పలు అభివృద్ధి పనులను పర్యవేక్షించారు. సంగారెడ్డి జిల్లా నారాయణ్ ఖేడ్ నియోజకవర్గ పరిధిలో ప్రగతిలో ఉన్న పలు అభివృద్ధి పనులను మెదక్ రీజియన్ సూపరింటెండింగ్ ఇంజనీర్ పి.జోగారెడ్డి శుక్రవారంనాడు తనిఖీ చేశారు. నూతన మండలం అయిన నిజాంపేటలో జరుగుతున్న ప్రైమరీ హెల్త్ సెంటర్ భవనం నిర్మాణం మరియు మన ఊరు మన బడి పనులను తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స్లాబ్ దేశంలోని పనులను పరిశీలించారు. నాణ్యత ప్రమాణాలను పాటించాలని సంబంధిత కాంట్రాక్టర్ మరియు ఇంజనీర్లను ఆదేశించారు. మన ఊరు మన బడి పనులను త్వరలో పూర్తి చేయాలని ఈ సందర్భంగా ఆదేశించారు. పంచాయతీ రాజ్ ఆద్వర్యంలో నారాయణ్ ఖేడ్ నియోజకవర్గ పరిధిలో జరుతున్న వివిధ పనులపై సమీక్షించారు. నారాయణ్ ఖేడ్ పంచాయతీ రాజ్ అసిస్టెంట్ ఇంజనీర్ సి.హెచ్.రాకేశ్ కుమార్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ దుర్గా ప్రసాద్, ఆందోల్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అంజయ్య తాల్కా సంబంధించిన కాంట్రాక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు.

## నియోజవర్గబిజెపి ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో అర్హులైన దళితులందరికీ దళిత బంధు మంజూరు చేయాలి



మధిర రూరల్ జూలై 14 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో శుక్రవారం నాడుబిజెపి ఎస్సీ మోర్చా స్టేట్ కొప్పు పాషా పిలుపుమేరకు బిజెపి ఎస్సీ మోర్చా నియోజకవర్గం ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ సెంటర్లో ఏర్పాటు చేసిన కార్యకరమంలో అంబేద్కర్ విగ్రహం వద్ద బిజెపి ఎస్సీ మోర్చా ఖమ్మం జిల్లా అధ్యక్షులు కోటమర్తి సుదర్శన్ నియోజకవర్గ ఇన్చార్జి దేవరకొండ కోటేశ్వరరావు , జిల్లా అధికార ప్రతినిధి కనపర్తి ప్రకాశ్,మధిర %ంఎ% మోర్చా టౌన్ అధ్యక్షులు దోర్నాల రవీంద్ర ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి డిమాండ్లతో కూడిన వినతపత్రాన్ని అంబేద్కర్ విగ్రహానికి సమర్పించారు. అనంతరం జిల్లా ఎస్సీ మోర్చా నియోజకవర్గం ఇంచర్చ్ దేవరకొండ కోటేశ్వరరావు,అధికార ప్రతినిధి కనపర్తి ప్రకాష్ మాట్లాడుతూ.గత పది సంవత్సరాలుగా తెలంగాణలో దళితులను మోసం చేస్తున్న కెసిఆర్ దళితులకు అరచేతిలో వైకుంఠం చూపిస్తున్నారని దళితులకు ప్రవేశపెట్టిన పథకాలు మూడు ఎకరాల భూమి, దలితులఅందరికి దళిత బంధు ఇవ్వాలి ,నిరుద్యోగ భృతి డబల్ బెడ్ రూమ్ చర్మకారుల పెన్షన్ డప్పు కళాకారులకు పెన్షన్ అమలు చేయాలని డిమాండ్ లతో కూడిన వినితి పత్రాన్ని శుక్రవారం బిజెపి ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి సమర్పించటం జరిగినది. ఈ కార్యక్రమ లొ మధిర ఇంచార్జ్ ఏలూరు నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి చిలువేరు సాంబశివరావు, బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి రమిసెట్టి నాగేశ్వరరావు, పట్టణ అధ్యక్షులు పాపట్లా రమేశ్,కర్యవర్గ సభ్యులు కొంచెం కృష్ణారావు, జిల్లా %ఎయిఎ% కార్యదర్శి కాసిన నాగభూషణం, బీజేపీ పట్టణ ప్రదనా కార్యదర్శి బియ్యవరపు రామక్రిష్ణ,కిసాన్ మర్చా పట్టన అధ్యక్షులు దోర్నాల రాంబాబు . నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం ఘనంగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు**



ఆసిఫాబాద్ జిల్లా జూలై 14 (ప్రజాపాలన,ప్రతినిధి) :జిల్లాలో ఈ నెల 20వ తేదీన నిర్వహించనున్న జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని అధికారులు సమన్వయంతో ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, విద్యాశాఖ, సంక్షేమ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో 20వ తేదీన నిర్వహించనున్న జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం ఘనంగా నిర్వహించాలని తెలిపారు. జిల్లాలో 1 నుండి 19 సంవత్సరాల లోపు గల వారికి ఆల్బెండజోల్ 400 ఎం.జి. మాత్రలను నులిపురుగుల నివారణకై అందించేందుకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు మాత్రలు అందించాలని, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రామకృష్ణ, జిల్లా సంక్షేమ అధికారి సావిత్రి, విద్యాశాఖ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## "ఆపరేషన్ ముస్కాన్" కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు**



ఆసిఫాబాద్ జిల్లా జూలై 14 (ప్రజాపాలన, ప్రతినిది) : జిల్లాలో ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో ''ఆపరేషన్ ముస్కాన్'' కార్యక్రమ నిర్వహణపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దుకాణాలు, హొటల్లు, పరిశ్రమలలో పనిచేస్తున్న బాల కార్మికులను గుర్తించి వారిని బాలసదనంలో చేర్పించాలని, 14 సంవత్సరాల లోపు పిల్లలతో పని చేయిస్తున్న యజమానులపై కేసులు నమోదు చేయాలని తెలిపారు. ఇటుకలు తయారీ, స్టోన్ కంపెనీలు, క్రషర్ కంపెనీలలో పనిచేస్తున్న బాల కార్మికులను గుర్తించి వారిని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో చేర్పించి విద్యను అందించాలని, ఆ దిశగా బాలల రక్షణ కమిటీ సభ్యులు కృషి చేయాలని తెలిపారు. బాల్య వివాహాలు జరగకుండా సంబంధిత అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. బడికి దూరంగా ఉన్న పిల్లలు, మధ్యలో బడి మానేసిన పిల్లలను గుర్తించి పాఠశాలలో చేర్పించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దహనం



చేవెళ్ల జులై 14 (ప్రజాపాలన): తెలంగాణ రైతులకు 24 గంటల కరెంటు అవసరం లేదు అన్నందుకు నిరసనగా బిఆర్ఎస్ నేతలు రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. శుక్రవారం చేవెళ్ల నియోజకవర్గం కేంద్రంలో టిఆర్ఎస్ నేతలు దిష్టిబొమ్మ దహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నేతలతో కలిసి స్థానిక ఎమ్మెల్యే కాలె యాదయ్య పాల్గొన్నారు. హైదరాబాద్- బీజాపూర్ హైవేపై నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. టిఆర్ఎస్ ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని కోరి 24 గంటల విద్యుత్ అందిస్తుంటే! కాంగ్రెస్ ఎంపి రేవంత్ రెడ్డి 24గంటల కరెంట్ రైతులకు అవసరం లేదు అనడం బాధాకరం అన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ కు రైతులు తగిన బుద్ధి చెపుతారన్నారు. బిఆర్ఎస్ పార్టీ రైతుల లక్ష పాత ప్రభుత్వం అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి మర్పల్లి మాలతి కృష్ణ రెడ్డి ఎంపిపి మల్గారి విజయలక్ష్మి వెంకటేశ్వర్ రెడ్డి టిఆర్ఎస్ 5 మండల అధ్యక్షులు పెద్దోళ్ల ప్రభాకర్ నాగిరెడ్డి నర్సింగ్ రావు మహేందర్ రెడ్డి వైస్ ఎంపీపీ కర్ణ శివప్రసాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నర్సింలు వివిధ గ్రామాల సర్పంచులు ఇబ్రహీంపల్లి సర్పంచ్ జంగారెడ్డి గొల్లపల్లి సర్పంచ్ పామేని సర్పంచ్ మల్లారెడ్డి రేగడి ఘనాపూర్ సర్పంచ్ నర్సింలు ఆలూరు సర్పంచ్ విజయలక్ష్మి నరసింహులు మల్లా రెడ్డి గూడా సర్పంచ్ మోహన్ రెడ్డి దేవరంపల్లి సర్పంచ్ నరహరి రెడ్డి అస్తిపూర్ సర్పంచ్ వెంకటయ్య దామరగిద్ద సర్పంచ్ వెంకటేశం గుప్తా మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ లు ఫయాజ్ వెంకటేష్ మహేష్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ గిరిధర్ రెడ్డి మండల ఉపాధ్యక్షులు రామ గౌడ్ మండల ప్రధాన కార్యదర్శి నరేందర్ గౌడ్ యూత్ మండల అధ్యక్షుడు తోట చంద్ర శేఖర్ పట్టణ అధ్యక్షులు జూకన్నా గారి జైపాల్ రెడ్డి ఉద్యమ నాయకుడు శేరి రాజు బేగరి నర్సింలు రామ గౌడ్ మధ్యల జంగయ్య అబ్దుల్ ఘని బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా ఎండి షారుఖ్



శంకరపట్నం జూలై 14 ప్రజాపాలన రిపోర్టర్: కరీంనగర్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పడాల రాహుల్ ఆదేశాల మేరకు శంకరపట్నం మండలం కేశవపట్నం గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకుడు మహమ్మద్ షారుఖ్ ని మానకొండూరు నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా శుక్రవారం నియమించారు. తన నియామకానికి సహకరించిన మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ కి, కవ్వంపల్లి సత్యనారాయణకి, అంతగిరి వినయ్, బత్తిని శ్రీనివాస్ కి, గోపగోని బసవయ్యకి షారుక్ ధన్యవాదాలు తెలియజేశారు

## మున్సిపాలిటీలో 21వవార్డ్‌లో డ్రైడే ఫ్రైడే కార్యక్రమం



మధిర జూలై 14 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో శుక్రవారం నాడుజిల్లా కలెక్టర్ గౌతమ్ ఆదేశాల మేరకు వర్షాకాల సీజన్ వ్యాధులు వ్యాపించకుండా 21 వార్డ్ కౌన్సిలర్ ఎర్రగుంట లక్ష్మీ రమేష్ ఆధ్వర్యంలో డ్రైడే ఫ్రైడే కార్యక్రమం ఈరోజు నుంచి మొదలు వర్షాకాలం డెంగ్యూ జ్వరాలు వ్యాధులు నుండి ప్రజలను అప్రమత్త చేస్తూ డ్రైలీ ఫ్రైడే కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్ పి రత్నం, ఆశ వర్కర్ జ్యోతి, వీఆర్వో కవిత, మున్సిపల్ సిబ్బంది అనిల్ వార్డు సభ్యులు నల్లబోతు నరసింహారావు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## శంకరపట్నంలో వృద్ధుడి మిస్సింగ్ కేసు నమోదు




శంకరపట్నం జూలై 14 ప్రజాపాలన రిపోర్టర్: శంకరపట్నం మండలం కొత్తగట్టు గ్రామానికి చెందిన తూముల లక్ష్మణరావు 60 సంవత్సరాలు వృద్ధుడు గురువారం ఉదయం వ్యవసాయ పని నిమిత్తం ఇంటి నుండి బయటికి వెళ్లిన అతను సాయంత్రం వరకు ఇంటికి రాకపోవడాన్ని గమనించిన అతని భార్య మణెమ్మ బంధువుల ఇళ్ళకి ఫోన్ చేసి కనుక్కున్నప్పటికీ అతని ఆచూకీ తెలియ రాలేదు, దీంతో తన భర్త ఆచూకీ కోసం వెతికి వెతికి శుక్రవారం కేశవపట్నం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. అతను ఇంటినుండి బయటికి వెల్లినప్పుడు తెల్ల అంగీ, తెల్ల దోతి దరించినట్లు అతని భార్య తెలియజేసింది.

## తెలుగుదేశం పార్టీ బలోపేతానికి అందరమూ కలిసి పని చేద్దాం: డాక్టర్ వాసిరెడ్డి



మధిర జూలై 14 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో శుక్రవారం నాడుతెలంగాణ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు, డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, ఖమ్మం టిడిపి పార్లమెంటరీ కమిటీ అధ్యక్షులుగా నియామకమైన సందర్భంగా జిల్లా లోని వివిధ మండలాలకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మధిరలోని నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో డా.రామనాథం ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువ, పుష్పగుచ్ఛాలతో సత్కరించి శుభాకాంక్షలు, అభినందనలు తెలిపి హర్షం వ్యక్తం చేసారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ప్రత్యేక ఆదరాభిమానాలు చూరగొన్న, సౌమ్యుడు, వివాద రహితుడు, పక్షపాత ధోరణి లేకుండా అందరినీ కలుపుకుని పోయే స్వభావమున్న డా.రామనాథం గారికి ఖమ్మం పార్లమెంటరీ అధ్యక్ష బాధ్యతలు అప్పగించటం చాలా సంతోషకరమని, ఆయన నాయకత్వంలో పనిచేస్తూ, జిల్లాలో పార్టీ బలోపేతానికి తమవంతు కృషి చేస్తామని నాయకులు తెలిపారు. తనకు అభినందనలు తెలిపిన వివిధ హెూదాల్లో వున్న నాయకులకు, కార్యకర్తలకు డా.రామనాథం కృతజ్ఞతలు తెలుపుతూ, నాయకులు, కార్యకర్తల సహాయ సహకారాలతో పార్టీ తనపై వుంచిన గురుతర బాధ్యతను నెరవేర్చగలనన్న విశ్వాసాన్ని వ్యక్తం చేసారు. పార్టీ రాష్ట్ర నాయకత్వం యిచ్చిన పిలుపుమేరకు ప్రజాసమస్యల పరిష్కార పోరాటంలో సమిష్టిగా కృషి చేద్దామని, ఈ క్రమంలో అందరికీ తాను ఎప్పుడూ అందుబాటులో వుంటానని పేర్కొన్నారు.డా.రామనాథం ని కలిసిన మండలాల టిడిపి నాయకులు ఖమ్మంకొండబాల కరుణాకర్, కేతినేని హరీష్, మల్లెంపాటి అప్పారావులీగల్ సెల్ కార్యదర్శిమందపల్లి రజని, రాజేశ్వరి, పారుపల్లి సురేష్, పాల్వంచ రామారావు, రాజేశ్వరరావు, అడ్వొకేట్ గొల్లపూడి రామారావు తదితరులువైరా: చెరుకూరి చలపతిరావుమండలఅధ్యక్షుడుమదుసూధనరావు, సురేంద్ర, వెంకటేశ్వరరావు తదితరులు ఇల్లందు: ముద్రగడ వంశనియోజకవర్గ ఇంచార్జ్ చంద్రావతి నాయక్ సత్తుపల్లి ఇంచార్జ్ రామారావు, సరస్వతి తదితరులుకల్లూరు: కె.రంగారావు, చిట్టిబాబు మండన అధ్యక్షులుతదితరులుచింతకాని: నున్నా తాజుద్దీన్ మండల అధ్యక్షులు నన్నక గోపాలరావురైతు సంఘం బాధ్యులుటి.శ్రీనివాసరావు, రామకృష్ణ, తాళ్లూరి శేషయ్య తదితరులుబోనకల్ : రావుట్ల సత్యనారాయణ(మండల అధ్యక్షులు) మైనేని రవి, బరకయ్య సాదినేని హనుమంతరావు తదితరులుఎర్రుపాలెం: దోమందుల సామేలుమండలాధ్యక్షులు గురిజాల సత్యనారాయణ, గూడూరు వెంకటేశ్వరరెడ్డి, జగన్అశ్వారావుపేట: కాట్రం స్వామినియోజకవర్గ ఇంఛార్జ్ తేళ్ల స్వామి,నార్లపాటిశ్రీనివాసరావుమండలాధ్యక్షుడుఅంకూరి వెంకటేశ్వరరావు, యమ్.డి. పాషావలిదమ్మపేటమండలాధ్యక్షుడు)పానుగంటి రామారావు(అన్నపురెడ్డిపల్లి మండల అధ్యక్షుడు) తేళ్ల చెన్నయ్య(ములకలపల్లి మండలాధ్యక్షుడు)ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఐటిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, వేమూరి సునీల్, మధిర టౌన్ కన్వీనర్ మల్లాది హనుమంతరావు, మధిర టౌన్ కార్యదర్శి చెరుకూరి కృష్ణారావు, మధిర రూరల్ మండల అధ్యక్షుడు మార్నీడి పుల్లారావు, మాదల నరసింహారావు ఐటిడిపి బాధ్యులు అనుమోలు సతీష్, యర్రం వెంకటకృష్ణ, మేడా వెంకటేశ్వరరావు, బి.రాయప్ప తదితరులు పాల్గొన్నారు.

## రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వం: మాజీ ఎమ్మెల్యే అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి



సైదాపూర్ ప్రజా పాలన జూలై 14. శుక్రవారం సాయంత్రం సైదా పూర్ మండలం జాగిరిపల్లి లో పర్యటించారు. ఇంటింటా తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రాగానే నేరవేర్చ బోయే హామీలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హయాం లో జరిగిన అభివృద్దే తప్ప బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు చేసింది శూన్యం అన్నారు. రైతులకు కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వస్తె అన్ని విధాల న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మిట్టపల్లి కిష్టయ్య జాగిరిపల్లి గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోంటా ఇంద్రసేన ఆధ్వర్యంలో మాజీ మండల అధ్యక్షులు పల్లేని రవీందర్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు . ఉసకోయిల రాఘవులు ముత్యాల మల్లేష్ యాదవ్ ఆదిరెడ్డి ఎంపిటిసి చైతన్య కొండల రెడ్డి మాజీ సర్పంచ్ దొంత సుధాకర్, మాజీ సింగిల్ విండో చైర్మన్ సారా బుడ్డ రాజి రెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు మండల కొమురయ్య మేకల రవీందర్, బైరి రాజు, కనుక తిరుపతి వెన్నంపల్లి విలేజ్ ప్రెసిడెంట్ మారుపాక తిరుపతి, స్థానిక నాయకులు చంద్రారెడ్డి మద్దూరి రవీందర్ రెడ్డి సింగిల్ విండో మాజీ డైరెక్టర్ అనగోని శ్రీనివాస్ గౌడ్ ఎర్రోళ్ల శ్రీనివాస్ నాయకులు, పలు గ్రామ శాఖల అధ్యక్షులు, పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు అభిమానులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే ఆత్రం సక్కు



ఆసిఫాబాద్ జిల్లా జూలై 14 (ప్రజాపాలన, ప్రతినిధి) : రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని,ప్రభుత్వం అందిస్తున్న ఎరువులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని,ఎమ్మెల్యే ఆత్రం సక్కు అన్నారు. శుక్రవారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా జిల్లా కేంద్రంలో ఎంపీపీ మల్లికార్జున్, సింగిల్ విండో చైర్మన్ అలీబిన్ అహ్మద్, లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులను అభివృద్ధి పరచడానికి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం అధికారులు మాట్లాడుతూ శనివారం నుండి బూరుగుడా రైతు వేదికలో ఎరువులు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఖాదర్ హుస్సేన్, సింగిల్ విండో వైస్ చైర్మన్ ప్రహ్లాద్, De-pending శ్రీనివాస్, భీమేష్, రైతులు, బిఆర్ఎస్ నాయకులు, పాల్గొన్నారు.


**PADMAVATHI CO-OPERATIVE URBAN BANK LTD.**
(T.A.1454)
H.No.4-3-188 & 189, First Floor, Hill Street, Mahankali Street, Secunderabad-500 003, Ph: 040-2789 6789, 2781 0234; E-mail:care@padmavathibank.com
**EXTENSION COUNTER**:
St. Domnics High School, Saleemnagar, Malakpet, Hyderabad- 500 036, Ph:040-2455 1407

**NOTICE OF THE ANNUAL GENERAL BODY MEETING**

Notice is hereby given that the **Annual General Body Meeting of Padmavathi Cooperative Urban Bank Ltd.,** (T.A.1454) will be held on **30.07.2023** at the **Taj Mahal Hotel, 3-1-254 to 260 S.D.Road, Secunderabad - 500 003 at 11.00 A.M.** to transact the following business..

1. **To consider and approve the Audited Balance Sheet and Profit and Loss account** and appropriations for the year 2022-2023;
2. **To approve admission of members, allotment of shares and refund of share capital from 01.02.2023 to 30.06.2023 ;**
3. **To approve the loans and advances sanctioned from 01.02.2023 to 30.06.2023.**
4. **To approve investment of funds / withdrawals in term deposits with Banks and in Govt. Securities from 01.02.2023 to 30.06.2023;**
5. **To approve and ratify the decisions taken by the Board from 01.02.2023 to 30.06.2023;**
6. **To approve the Annual Budget for the year 2023-2024;**
7. **To declare Dividend for the year 2022-2023;**
8. **To consider any other subject with the permission of the Chairman.**

**(BY ORDER OF THE BOARD OF DIRECTORS)**
**Place : Secunderabad** **Sd/-**
**Date : 13.07.2023** **(C.Venkateshwar Rao)**
**Chairman**

**NOTE:**
If any clarification is required in General Body, 7 days advance intimation may please be given to the Bank. Admission is restricted to members only.


## పకడ్బందీగా ఓటరు జాబితా రూపకల్పన: రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్




ఇబ్రహింపట్నం జూలై తేది 14 ప్రజాపాలన ప్రతినిధి :శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, రాష్ట్ర స్థాయి అధికారులతో కలిసి రాష్ట్ర శాసన సభకు జరగబోయే సాధారణ ఎన్నికల పై సమీక్షా సమావేశం 2023 - అవగాహన, ఈ.వి.ఎం.లు, వి.వి.ప్యాట్ ల ఉపయోగం కోసం డిజిటల్ ఔట్రీచ్ పై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు.ఈ వీడియో సమావేశంలో జిహెచ్ఎంసి కమిషనర్ కార్యాలయం నుండి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ హరీష్ జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రాస్ తో కలిసి పాల్గొన్నారు.రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ,లి రెండవ విడత ఓటర్ జాబితా సవరణలో భాగంగా డ్రాఫ్ట్ ఓటరు జాబితా విడుదల ముందు, మనకు వచ్చిన ప్రతి దరఖాస్తు స్క్రూటినీ పూర్తి చేయాలని, ఓటరు జాబితా నుంచి తొలగించిన ఓటర్ల వివరాలను క్షేత్రస్థాయిలో మరోసారి ధృవీకరణ పూర్తి చేయాలని, ఇంటికి 6 కంటే అధికంగా ఉన్న ఓటర్ల వివరాల ధృవీకరణను పూర్తి చేయాలని తెలిపారు.ఓటరు జాబితా నుంచి పెద్ద ఎత్తున ఓటర్ల వివరాలు తొలగించిన నేపథ్యంలో దానికి గల కారణాలను స్పష్టంగా తెలియచేయాలని, ఫోటో సిమిలర్ ఎంట్రీ, డబుల్ ఎంట్రీ తొలగించాలని అన్నారు. జిల్లాలో ఇంటింటి సర్వే నేపథ్యంలో వచ్చిన దరఖాస్తులు, ఆన్ లైన్ ద్వారా ఫారం 6, ఫారం 7, ఫారం 8 క్రింద వచ్చిన దరఖాస్తులను జూలై 27 నాటికి ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేయాలని అన్నారు.జిల్లాలో పోలింగ్ కేంద్రాల వద్ద భారత ఎన్నికల సంఘం నిర్దేశాల మేరకు ఎన్నికల నిర్వహణ కోసం అవసరమైన అన్ని మౌళిక వసతులు ఉండాలని, పోలింగ్ కేంద్రాల వద్ద ర్యాంపుల ఏర్పాటు, లైటింగ్, త్రాగునీరు, అవసరమైన ఫర్నీచర్, పురుషులకు, స్త్రీలకు ప్రత్యేకంగా టాయిలెట్లు, ఇతర సదుపాయాలు ఉండే విధంగా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని ఆయన సూచించారు. ఓటర్ల సంఖ్య ఎక్కువ ఉంటే నూతన పోలింగ్ కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి జిల్లాలో ఎన్నికల నిర్వహణ కోసం రూపొందించిన జిల్లా ఎన్నికల ప్రణాళికను సమర్పించాలని సూచించారు. జిల్లాలో ఉన్న అసెంబ్లీ నియోజక వర్గం వారిగా ప్రణాళిక తయారు చేసుకోవాలని అన్నారు. ఎన్నికల నిర్వహణ కోసం అవసరమైన సిబ్బంది, అందుబాటులో ఉన్న సిబ్బంది, వారికి శిక్షణ తదితర అంశాలతో సంపూర్ణ సమాచారంతో ప్రణాళిక రూపొందించాలని తెలిపారు. జిల్లాలో జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయం ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు.ప్రతి నియోజకవర్గ పరిధిలో ఈవిఎం, వివిప్యాట్ వినియోగం పై విస్తృతఅవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. భారత ఎన్నికల సంఘం నిర్దేశం నుంచి జూలై 28 నుంచి స్విప్ కార్యక్రమాలు విస్తృతం చేయాలని, స్విప్ కార్యక్రమాల నిర్వహణపై రాజకీయ పార్టీలకు సమాచారం అందించాలని అన్నారు. ఎఫ్.ఎల్.సి పూర్తయిందని, సరిగ్గా పని చేస్తున్న , ఈవిఎం, వివిప్యాట్ యంత్రాల వివరాలు రాజకీయ పార్టీలకు ఇవ్వాలని, ఈవిఎం, వివిప్యాట్ యంత్రాలు ఉండే స్ట్రాంగ్ రూంకు మంచి భద్రత కల్పించాలని, ఫైర్ ప్రమాదం నియంత్రణ కోసం ఫైర్ అలారంలు ఏర్పాటు చేయాలని అన్నారు. ఎన్నికల నిర్వహణ కోసం అవసరమైన బడ్జెట్ ప్రతిపాదనలు తయారు చేయాలని అన్నారు.వీడియో సమావేశంలో జిల్లా కలెక్టర్ హరీష్ మాట్లాడుతూ నియోజకవర్గ వారీగా వాహనాలు ఏర్పాటు చేసి ప్రతి గ్రామం, ఆవాసాల వారీగా పర్యటించి ఈవిఎం, వివిప్యాట్ యంత్రాల వినియోగం పై అవగాహన కల్పిస్తామని సెప్టెంబర్ నాటికి జిల్లా వ్యాప్తంగా ప్రక్రియ పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈవిఎం, వివిప్యాట్ల పై ప్రజలకు అవగాహన కల్పించే ట్రైయినర్లకు జిల్లాలో శిక్షణ అందించి అవగాహన కార్యక్రమాలు ప్రారంభించి, అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో పూర్తి స్థాయి అవగాహన కల్పించేలా షెడ్యూల్ రూపొందిస్తామని అన్నారు. జిల్లాలో ప్రతి పోలింగ్ కేంద్రం వారీగా పురుషులు, మహిళల ఓటర్ల వివరాలు వయస్సు వారీగా, జనాభా నిష్పత్తి వివరాలు, లింగ నిష్పత్తి నివేదికలు తయారు చేయాలని అన్నారు. ప్రతి మండలం వారీగా సమాచారం సేకరించి నివేదికలు తయారు చేయాలని అన్నారు. జిల్లాలో అర్హులైన ఏ ఒక్కరి పేరు కూడా జాబితా నుండి తప్పిపోకుండా జాగ్రత్తలు తీసుకుంటామని, ఇండ్లు మారినవారి, మరణించిన వారి పేర్లను తొలగించడం జరిగినదని, వివిధ కారణాల వల్ల ఓటర్ల జాబితా నుండి తొలగించిన పేర్లను మరోమారు క్షుణ్ణంగా పరిశీలించి, పోలింగ్ స్టేషన్ వారీగా క్షేత్ర స్థాయిలో పరిశీలన జరిపి, అర్హులైన వారికి ఓటు హక్కు కల్పిస్తామని తెలిపారు.




జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

సంపాదకీయం

శనివారం 15, జులై 2023

## పశ్చిమ బెంగాల్.. పంచాయతీ ఎన్నికల ప్రహసనం !

బిజెపి విషపూరిత, ప్రజాస్వామ్య వ్యతిరేక దాడులను ఎదుర్కొనడానికి ప్రతిపక్ష పార్టీలన్నీ సమాయత్తమవుతున్న వేళ...బెంగాల్‌లో టిఎంసి విషపూరితమైన ప్రజాస్వామ్య వ్యతిరేక దాడులు ... ప్రజాస్వామ్య పరిరక్షణకు పాటుపడుతున్నట్టు పోజు పెట్టేందుకు బిజెపికి అవకాశమిస్తున్నాయి.తద్వారా ప్రతిపక్షాల ఐక్యతకు తృణమూల్ తీవ్ర హాని కలిగిస్తున్నది. పశ్చిమ బెంగాల్‌లో ఇటీవల జరిగిన మూడంచెల పంచాయతీ ఎన్నికల సందర్భంగా తృణమూల్ కాంగ్రెస్ (టిఎంసి) తన రాజకీయ ప్రత్యర్థులపై, తమకు వ్యతిరేకంగా ఓటు వేస్తారని భావించిన ప్రజలపై పదే పదే తీవ్ర స్థాయిలో హింసాకాండకు దిగింది, బెదిరింపులకు పాల్పడింది.పోలింగ్ ప్రక్రియలోని ప్రతి దశలోను (నామినేషన్లు దాఖలు చేయడం నుండి, ప్రచారం, జులై 8 పోలింగ్ రోజున, జులై 11 ఓట్ల లెక్కింపు రోజున) అభ్యర్థులపై, ప్రతిపక్ష పార్టీల మద్దతుదారులపై దాడులు జరిగాయి. ఓటర్లను బెదిరించడం, వారిని పోలింగ్ బూత్‌లకు వెళ్ళి, ఓటు వేయనీయకుండా అడ్డుకోవడం, బ్యాలట్ బాక్సులను ఎత్తుకెళ్లడం, పోలింగ్ బూత్‌లను స్వాధీనం చేసుకోవడం వంటి చర్యలకు దిగారు. ఓటింగ్ క్రమంలో పెద్ద ఎత్తున అవకతవకలకు పాల్పడ్డారు. చివరగా, అనేక చోట్ల పోలింగ్ ఫలితాలు తమకు అనుకూలంగా రావడం లేదని గ్రహించడంతో, ఓట్ల లెక్కింపు క్రమంలో పెద్ద ఎత్తున అవకతవకలకు దిగడం, ప్రతిపక్ష పార్టీలకు చెందిన కౌంటింగ్ ఏజెంట్లను లెక్కింపు జరిగే ప్రాంతాల నుండి బయటకు వెళ్ళగొట్టడం, ప్రతిపక్షాలకు చెందిన అభ్యర్థుల బ్యాలట్ పత్రాలను నాశనం చేయడం, ఫలితాలను తారుమారు చేయడం వంటి పనులకు దిగారు. సిపిఎం అభ్యర్థులు గెలుపొందారని, వారికి ఎన్నికైనట్లు సర్టిఫికెట్లను ఇచ్చే సమయంలో తృణమూల్ గూండాలు వాటిని లాక్కుని, చించివేసినట్లు అనేక వార్తలు వచ్చాయి. అత్యంత దారుణమైన కేసుల్లో ఒకటి భానగర్‌లో జరిగింది. అక్కడ ఐఎస్ఎఫ్ అభ్యర్థి జెహనారా బీబీ జిల్లా పరిషత్ ఎన్నికల్లో గెలుపొందారు. కానీ అక్కడ తృణమూల్ అభ్యర్థి గెలుపొందినట్లు ప్రకటించడానికి ప్రయత్నాలు జరిగాయి. ఈ మోసానికి వ్యతిరేకంగా స్థానికులు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. దాంతో అర్ధరాత్రి సమయంలో, వారిపై పోలీసులు కాల్పులు జరిపారు. అక్కడికక్కడే ముగ్గురు మరణించారు. మొత్తమ్మీద ఈ ఎన్నికల సందర్భంగా చెలరేగిన హింసాకాండలో 60 మంది చనిపోయారు.ఈ అన్ని అక్రమాల్లోనూ ప్రభుత్వ యంత్రాంగం, పోలీసులు, పాలక పార్టీతో కుమ్మక్కవడం ఈ ఎన్నికల్లో మరో కలవరపరిచే అంశం. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పాత్ర ఈ మొత్తం క్రమంలో అత్యంత అవమానకరంగా వుంది. ఇప్పటివరకు ప్రకటించిన ఫలితాల్లో తృణమూల్ కాంగ్రెస్ ఘన విజయం సాధించిందని ప్రధాన స్రవంతిలోని మీడియా ప్రకటించింది. రాజకీయ నిర్ధారణల కోసం ఈ ఎన్నికల ఫలితాలను విశ్లేషించడానికి ప్రయత్నించడంలో ఎలాంటి అర్థం లేదు. మొత్తం ఎన్నికల ప్రక్రియ అంతా ఒక ప్రహసనంగా మారింది. పంచాయతీ సంస్థలన్నింటినీ తన వశం చేసుకోవడానికి తృణమూల్ కాంగ్రెస్ చేసిన ప్రయత్నంలో ప్రజాస్వామ్యం ఛిద్రమైంది.అయితే, ఈ ప్రజాస్వామ్య వ్యతిరేక దాడి...కొన్ని హృదయపూర్వకమైన దృశ్యాలను అడ్డుకోలేకపోయింది. 2018 పంచాయితీ ఎన్నికల సమయంలో మాదిరిగా కాకుండా, ఈ ఎన్నికల్లో మొదట నుండి టిఎంసి గూండాల దౌర్జన్యాలకు ప్రజా ప్రతిఘటన తీవ్రంగా వుంది. సిపిఎం, వామపక్ష సంఘటన అభ్యర్థులు, మద్దతుదారులు ఈ బెదిరింపులకు, భౌతిక దాడులకు ఎదురొడ్డి నిలబడిన ఘటనలు వందలాదిగా వున్నాయి. పోలింగ్ రోజున, వేలాదిమంది ప్రజలు టిఎంసి గూండాలను ఎదిరించి, బారికేడ్లను ఛేదించుకుని, తమ ఓటు హక్కు వినియోగించు కున్నారు. ఓట్ల లెక్కింపు క్రమంలో ఫలితాలను తారుమారు చేయాలని పన్నాగాలు పన్నిన పాలక పార్టీకి ఈ అనుభవం కలవరం కలిగించింది. తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తీవ్ర స్థాయిలో వ్యతిరేకించింది వామపక్షాలు, కాంగ్రెస్ అన్న విషయం కూడా ఈ పంచాయతీ ఎన్నికల్లో వెల్లడైంది. దాంతో టిఎంసి భయోత్పాత ఎత్తుగడలకు ప్రధాన లక్ష్యాలుగా మారింది కూడా ఈ పార్టీలవారే. వీరితో పోలిస్తే బిజెపి ఇటువంటి దాడులకు గురైంది తక్కువే. ఈ కారణంగానే, టిఎంసి, బిజెపిలు ఒకే వర్గ ప్రాతిపదికను పంచుకుంటాయి. గ్రామీణ సంపన్నుల్లో, వారి పరాన్నభుక్కుల్లో వాటికి మద్దతు వుంది. గ్రామీణ ప్రాంతాల్లో టిఎంసి ఆధిపత్యం గత దశాబ్ద కాలంగా అది ఏర్పాటు చేసుకున్న, నిర్వహించిన నెట్‌వర్క్ నుండే వచ్చింది. గ్రామీణ ప్రాంతాల్లో నయా సంపన్నులు ఈ పార్టీకి ప్రధాన మద్దతుగా వున్నారు. గ్రామీణ బెంగాల్‌లోని రాజకీయ ఆర్థిక వ్యవస్థ అంతా అన్ని స్థాయిల్లోని టిఎంసి కార్యకర్తలు వసూలు చేసే రెంట్ (ముడుపులు)తో నిండిపోయి వుంటుంది. వీరు ప్రభుత్వ సంక్షేమ పథకాల నిధులను 'కట్ మనీ' (కమిషన్లు) ద్వారా స్వాహా చేస్తుంటారు. వివిధ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్ధిదారులయ్యేందుకు ప్రజల నుండి బలవంతంగా వసూలు చేసే కమిషన్లు ఇవి. టిఎంసి అభీష్టాన్ని అమలు చేసే నయా సంపన్నులు, వారి ఏజెంట్ల అవినీతి, శక్తివంతమైన నెట్‌వర్క్ ఇది. ముడుపులకు, బలవంతపు వసూళ్ళకు పంచాయతీలను దౌర్జన్యంగా హస్తగతం చేసుకోవడం, వాటిపై ఆధిపత్యం కలిగి వుండడం చాలా కీలకం. ఈ నెట్‌వర్క్ పరిధిలోనే, దోపిడీ సొమ్ము పంచుకోవడంపై ఘర్షణలు, విభేదాలు తలెత్తాయి. అదే సమయంలో, తృణమూల్ పెంచి పోషించే ఈ ముఠాలు, రాజకీయ ప్రత్యర్థులపై, అలాగే అసమానతలు, ప్రయోజనాలను కొల్లగొట్టడంపై ఎవరైనా అసమ్మతి గళాన్ని వినిపిస్తే వారి నుంచి ఈ పథకాల ప్రయోజనాలను లాగేసుకోవడం అనేది తృణమూల్ కాంగ్రెస్ చేతిలో ఒక ఆయుధంగా మారింది.ఈ అవినీతి–క్రిమినల్ బంధాన్ని వ్యతిరేకిస్తూ సిపిఎం, వామపక్ష శక్తులు పోరాడుతున్నాయి. అసెంబ్లీ ఎన్నికలు జరిగినప్పటి నుండి గత రెండేళ్ళలో, టిఎంసి అవినీతి బంధాలకు పెరుగుతున్న వ్యతిరేకతలో వామపక్షాల పాత్ర ప్రధానంగా వుంది. అందువల్లే పంచాయితీ ఎన్నికల్లో వామపక్షాలపైనే ఎక్కువగా హింసాత్మక దాడులు చోటుచేసుకున్నాయి. నిరంతరంగా జరుగుతున్న పోరాటాలు, విపరీతంగా జరుగుతున్న దాడులను సమర్థవంతంగా ఎదుర్కొంటూ సిపిఎం వామపక్షాలు, ఇతర లౌకిక మిత్రులు అందరూ కలిసి ప్రజా ప్రయోజనాలను మరింత ముందుకు తీసుకెళ్ళడాన్ని కొనసాగిస్తారు. తృణమూల్ పాలనపై పోరు సల్పుతారు. అత్యంత అధ్వాన్న ప్రత్యామ్నాయమైన బిజెపిని కూడా వారు కృత నిశ్చయంతో వ్యతిరేకిస్తారు. బిజెపి విషపూరిత, ప్రజాస్వామ్య వ్యతిరేక దాడులను ఎదుర్కొనడానికి ప్రతిపక్ష పార్టీలన్నీ సమాయత్తమవుతున్న వేళ...బెంగాల్‌లో టిఎంసి విషపూరితమైన ప్రజాస్వామ్య వ్యతిరేక దాడులు...ప్రజాస్వామ్య పరిరక్షణకు పాటు పడుతున్నట్టు పోజు పెట్టేందుకు బిజెపికి అవకాశమిస్తున్నాయి. తద్వారా ప్రతిపక్షాల ఐక్యతకు తృణమూల్ తీవ్ర హాని కలిగిస్తున్నది.

# పోలవరం అంటే నిర్వాసితుల త్యాగాలే...

ముంపు గ్రామాల గుర్తింపే ఓ పెద్ద యజ్ఞంలా, ప్రహసనంలా సాగితే ఇక గుర్తించిన వారికి సైతం ఇన్నేళ్ళుగా పునరావాస ప్యాకేజి ఇవ్వకపోవడం మరో బాధాకర ఘట్టం. ఇంకా చెప్పాలంటే మొత్తం ప్రాజెక్టు వ్యవహారంలో ఇదే అతి పెద్ద వైఫల్యం. ఇంత వరకు ముంపులో ఉన్నది లక్షా ఆరు వేల కుటుంబాలైతే...అందులో పునరావాస ప్యాకేజీ ఇచ్చింది కేవలం 12 వేల కుటుంబాలకే. అంటే పద్దెనిమిదేళ్ళు గడిచినా 12 శాతం మందికి కూడా పునరావాస ప్యాకేజీ ఇవ్వలేకపోయిన పాలకులు మిగిలిన 88 శాతం మందికి ఇవ్వడానికి ఎన్ని దశాబ్దాలు పడ్తాయో కదా !పోలవరం అంటే ప్రాజెక్టు మాత్రమే కాదు. అంతకుమించి త్యాగజీవులైన నిర్వాసితులకు పునరావాసం కల్పించడం కూడా. ప్రాజెక్టు మొదలెట్టి పద్దెనిమిదేళ్లయినా పునరావాసం పన్నెండు శాతం కూడా పూర్తికాకపోవడం నిర్వాసితుల పట్ల పాలకుల నిర్లక్ష్యానికి అద్దం పడుతుంది. పునరావాసం కల్పించకుండా వారిని జలసమాధి చేసి ప్రాజెక్టు నిర్మాణం చేయడాన్ని ఎవ్వరూ అంగీకరించరు. ప్రాజెక్టు నిర్మాణం అంటే పునరావాసం పూర్తి చేయడం ద్వారానే సాధ్యమని గుర్తించాలి. గతంలో ప్రకృతి ప్రకోపించడంతో గోదావరికి వరదలొచ్చేవి. నేడు ప్రాజెక్టు నిర్మాణం వల్ల వరదలు వస్తున్నాయి. గతంలో వరదలొస్తే వారం, పది రోజులు మెట్ట ప్రాంతాల్లో పునరావాసం పొందాల్సి వచ్చేది. కాపర్ డ్యాం నిర్మాణంతో నీళ్ళు ఎదురు తన్నడంతో వరదలొస్తున్నాయి. ఎప్పుడూ జులై నెలలో వరదలొచ్చేవి కావు. కానీ ప్రభుత్వ వైఫల్యం వల్ల 2022 జులైలో వరదలొచ్చాయి. 15 నుండి 3 నెలల పాటు కొండలు, గుట్టలు, పునరావాస కేంద్రాల్లో తలదాచుకున్నారు. ఈ సందర్భంగా చాలామందికి ఉన్న గూడు కొట్టుకుపోయింది. వరదల సమయంలో ఒక కొవ్వొత్తి మాత్రమే ఇచ్చారు. ఈసారి వరదల్లో అగ్గిపెట్టె అయినా ఇస్తారా అని దీనంగా ప్రశ్నిస్తున్నారు. రేషన్ కార్డుపై ఒక మంచినీటి ప్యాకెట్ మాత్రమే ఇచ్చారు. నాడు ఇస్తానన్న వరద పరిహారం సంవత్సరం గడిచినా నేటికీ ఇవ్వలేదు. వరదలు తగ్గాక భూములు సాగుకు సాధ్యం కావడం లేదు. ఉపాధి లేదు. బతికే మార్గం గగనమయ్యింది. ముంపు ప్రాంతం పేరుతో మౌలిక వసతుల కల్పన సైతం ఆపేశారు. దీనితో మాకు రావాల్సిన పునరావాస ప్యాకేజి ఇచ్చి కాలనీలు కట్టిస్తే మా బతుకేదో మేం బతుకుతాం అంటూ వాపోతున్నారు. పాలకులలో మాత్రం కదలిక లేదు.



ప్రాజెక్టు నిర్మాణానికి తొలి నోటిఫికేషన్ 2005 ఏప్రిల్ 15న వెలువడింది. అంటే 18 ఏళ్ళు పూర్తయ్యాయి. జాతీయ ప్రాజెక్టు, అధునాతన పరిజ్ఞానంతో నిర్మాణమని గొప్పగా చెప్తున్నా...నేటికీ ముంపు గ్రామాలేవో, నిర్వాసితులెవరో తేల్చకపోవడమే నిదర్శనం. పాలకులు ఇందుకు సిగ్గు పడాలి. ఫ్లడ్ రిజర్వాయర్ లెవల్ (ఎఫ్ఆర్ఎల్) అని మొదట్లో హద్దులు వేశారు. తర్వాత దశలు. కాంటూరు బ్లాకులు అంటూ విడదీశారు. తొలుత 41.15 మీటర్లు కాంటూరులో ఉన్న గ్రామాలకు పునరావాసం కల్పిస్తామంటున్నారు. తర్వాత 45.7 కాంటూరు పరిధిలోని వారికి పునరావాసం కల్పిస్తామన్నారు. ఈ కాకి లెక్కలతో నేటికీ ఏలూరు జిల్లా కుకునూరు, వేలేరుపాడు, రంపచోడవరం జిల్లాలో వి.ఆర్.పురం, చింతూరు, కూనవరం, ఎటపాక మండలాల్లో ముంపు గ్రామాల ఎంపికలో గందరగోళం సాగుతూనే ఉంది. దీంతో 18 ఏళ్ళైనా ఏ గ్రామాలు మునుగుతాయో, ఏవి మునగవో, మునిగిపోతున్న తమను నిర్వాసితులుగా గుర్తించారో లేదో అని ఆందోళనతోనే జీవిస్తున్నారు.

చిత్రమేమంటే 1986, 2022 సంవత్సరాల్లో వచ్చిన వరదల్లో పూర్తిగా మునిగిపోయిన గ్రామాలు సైతం 41.15 కాంటూరు లోకి రావని, ముంపు గ్రామాలు కావని అనడంతో నిర్వాసితుల ఆక్రోశం వర్ణనాతీతం. వరదల్లో తమ ఇళ్ళపై నుండి పడవలు తిరిగాయని ఇప్పుడు తమ గ్రామం ముంపులోకి రాదంటే ఎలాగని ప్రశ్నిస్తున్నారు. ఇంకా విచిత్రమేమంటే నిర్వాసితులకు నిర్మిస్తోన్న కుకునూరు మండలంలోని కివ్వాక, వెంకటాపురం, కూనవరం మండలంలో భైరవపట్నం, ఎటపాక మండలంలో కన్నాయిగూడెం కాలనీలు ముంపుకు గురయ్యాయి. ఇక పునరావాస కాలనీలు కూడా మునిగిపోతే ఇక మా పరిస్థితి ఏమిటన్న ప్రశ్నకు ప్రభుత్వం నుండి సమాధానం లేదు. కుకునూరు మండలంలో 10 గ్రామాలు వేలేరుపాడు మండలంలో 9, చింతూరు 1, వి.ఆర్.పురం 9, కూనవరం 7 గ్రామాలను మొత్తం 36 గ్రామాలను తొలి దశలో పునరావాసం కల్పించే గ్రామాల జాబితాలో ప్రకటించారు. వేలేరుపాడు మండలంలో బోరేపల్లి, కొత్తూరు, వసంతవాడ, కట్కూరు గ్రామాలలో ఇదే పరిస్థితి. మిగిలిన మండలాలోనూ ఇలాంటి ఉదాహరణలెన్నో. గ్రామాలకు పునరావాసం 70 కి.మీ. దూరంలో కల్పిస్తున్నారు. వీరు ఆ భూముల్ని ఎలా సాగు చేస్తారన్న ప్రశ్నకు సమాధానం లేదు. ఇక భూములు మునిగాక వాళ్ళెలా జీవించగలరనేది ఎవరికైనా తట్టే ప్రశ్న. కానీ ప్రభుతాలకు మాత్రం ఈ ప్రశ్న తట్టడం లేదు. అందుకే ప్రభుత్వం చెప్తున్నట్లుగా నిజంగానే కొన్ని గ్రామాలు ముంపుకు గురికావనే అనుకున్నా దీవుల్లా, దిబ్బల్లా మిగిలే గ్రామాలకు సాధారణ జీవితం, విద్యా, వైద్యం ఇతర మౌలిక సౌకర్యాలు ఎలా అందుతాయి? అందుకే ఈ కాకి లెక్కలు కట్టిపెట్టి మండలాన్ని యూనిట్‌గా తీసుకోవాలని ఈ ప్రాంత ప్రజలతో పాటు, సిపిఎంతో పాటు ఈ ప్రాంతపు సమస్యలపై కొద్దిపాటి అవగాహన ఉన్న వారంతా డిమాండ్ చేస్తున్నారు. ముంపు ప్రాంతాల గుర్తింపుకు ఇదే సరైన ప్రాతిపదిక కాగలదు. 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులకు పునరావాస ప్యాకేజీ ఇవ్వడంలోనూ ప్రభుత్వం అనేక మెలికలు పెడుతున్నది. యువతులకు ఇవ్వనని ఒకసారి...ఇప్పుడు ఫ్యామిలీ ప్యాకేజీ అని మాట మారుస్తున్నది. పోరాటాల ఫలితంగా కటాఫ్ తేదీ 2017 డిసెంబర్ నాటికి గుర్తించింది. నేటికీ అత్యధిక గ్రామాలకు పునరావాసం కల్పించకపోవడంతో, ఖాళీ చేయించే తేదీనే కటాఫ్ తేదీగా నిర్ణయించాలని ప్రజానీకం, సిపిఎం కోరుతున్నది.

### గుర్తించినా పునరావాసం దక్కలేదు

ముంపు గ్రామాల గుర్తింపే ఓ పెద్ద యజ్ఞంలా, ప్రహసనంలా సాగితే ఇక గుర్తించిన వారికి సైతం ఇన్నేళ్ళుగా పునరావాస ప్యాకేజి ఇవ్వకపోవడం మరో బాధాకర ఘట్టం. ఇంకా చెప్పాలంటే మొత్తం ప్రాజెక్టు వ్యవహారంలో ఇదే అతి పెద్ద వైఫల్యం. ఇంత వరకు ముంపులో ఉన్నది లక్షా ఆరు వేల కుటుంబాలైతే...అందులో పునరావాస ప్యాకేజీ ఇచ్చింది కేవలం 12 వేల కుటుంబాలకే. అంటే పద్దెనిమిదేళ్ళు గడిచినా 12 శాతం మందికి కూడా పునరావాస ప్యాకేజీ ఇవ్వలేకపోయిన పాలకులు మిగిలిన 88 శాతం మందికి ఇవ్వడానికి ఎన్ని దశాబ్దాలు పడ్తాయో కదా! ప్యాకేజీ పొందిన వారిలో పోలవరం, దేవిపట్నం మండలాల వారే వున్నారు. అయితే వారి మీద ప్రత్యేక ప్రేమతో పునరావాసం కల్పించలేదు. వీరిని అక్కడి నుండి తరలించనిదే ప్రాజెక్టు పనులు సాధ్యం కావని, వీరి పునరావాస కల్పన నిర్వాకానికి నిర్వాసితులు ఎక్కడ ప్రాజెక్టు పనులకు అడ్డుపడతారోనని వీరికి పునరావాస ప్యాకేజీ ఇచ్చి కాలనీలకు తరలించారు. పోలవరం మండలంలో ఆదివాసీల్ని పోలవరం, బుట్టాయిగూడెం, జీలుగుమిల్లి, మండలాలకు పునరావాసం కల్పించింది. ఇతరులకి పోలవరం, జంగారెడ్డిగూడెం, కొయ్యలగూడెం, గోపాలపురం మండలాల్లో పునరావాసం కల్పించారు. మోసపూరిత మాటలతో మరికొందర్ని, పోలీసులతో బెదిరించి మరికొందర్ని, దళారుల మాయ మాటలతో ఇంకొందర్ని పునరావాస కాలనీలకు తరలించారు. ఇందుకు నిలువెత్తు ఉదాహరణ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి హయాంలోనే సాగాయి. ప్రాజెక్టు నిర్మాణ గ్రామం, ఆదివాసీలున్న షెడ్యూల్డ్ గ్రామం దేవరగొందిని నాన్ షెడ్యూల్ ప్రాంతానికి తరలించారు. నాటి కలెక్టర్ ఎల్.అగర్వాల్ ఈ వికృత చర్యకు పాల్పడ్డాడు. త్వరలోనే పునరావాస కాలనీని షెడ్యూల్ ప్రాంతంగా గుర్తించేలా చేస్తానని నమ్మబలికాడు. నాడు ఈ చర్యను వ్యతిరేకించినందుకు సిపిఎం నేతల్ని నిర్బంధించడంతో పాటు పునరావాసానికి అడ్డొస్తున్నారంటూ ప్రచారం చేశారు. నాటి నుండి 2022 జులై వరదల్లో కూడా వేలేరుపాడు బోరెడ్డిగూడెం, కోయిదా గ్రామాల వారిని పునరావాస కాలనీలకు వెళ్ళిన మరుక్షణమే ప్యాకేజీ మొత్తం ఇస్తామన్నా నేటికీ బకాయిలున్నాయి. పదేళ్ళక్రితం తరలించిన గ్రామాల్లో సైతం 18 సంవత్సరాలు నిండిన యువతీయువకులకు ప్యాకేజీని పదుల సంఖ్యలో కూడా ఇవ్వలేదు. వేలేరుపాడు మండలంలో తేక్రాకగొమ్ములో 450 కుటుంబాల్లో కేవలం 5 గిరిజన కుటుంబాలకే ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అందించారు. ఇది కూడా మండలంలో 70 గ్రామాలకు 50 గ్రామాలు మునుగుతుంటే 31 గ్రామాలను ముంపులో గుర్తించి 5 గ్రామాల్లో మాత్రమే పరిహారమిచ్చారు. కుకునూరు మండలం భువనగిరిలో చీరవల్లిలో సగం మందికి పరిహారమిచ్చారు. ఈ మండలం పరిస్థితీ ఇంతే. మొత్తం 90 గ్రామాలుంటే 70 గ్రామాలు ముంపుకు గురవుతుంటే 18 గ్రామాలను ప్రభుత్వం గుర్తించింది. వాటిలో ఒక గ్రామంలో పూర్తిగానూ, మరో గ్రామంలో పాక్షికంగానూ పరిహారం చెల్లించారు. ఇక అల్లూరి జిల్లాలో 4 మండలాల్లో ఇంతకంటే ఘోరం. పోడు భూములకు హక్కు పత్రాలు లేవనే సాకుతో ఎవ్వరికీ పరిహారం ఇవ్వలేదు. పునరావాస ప్యాకేజీ రూ.10 లక్షలు, భూమికి పరిహారం రూ.5 లక్షలు ఇస్తామన్న జగన్ ఎన్నికల హామీలు నాలుగున్నరేళ్ళు గడిచినా అతీగతీ లేదు. బటన్ ముఖ్యమంత్రిగా 'నేను కన్నాను. విన్నాన'న్న జగన్ గారికి నిర్వాసితుల కష్టాలు కనపడడం లేదా? మా ప్యాకేజీ బటన్ కూడా నొక్కొచ్చు కదా అన్న వారి మాటలు వినపడ్డం లేదా ?

### నిర్వాసితుల కాలనీల్లో సౌకర్యాలేవీ ?

రెండు జిల్లాల్లోని 8 మండలాల నిర్వాసితులకు సుమారు 70 కాలనీలు నిర్మిస్తున్నారు. వీటిలో 8 మండలాల గిరిజనేతరులకు జంగారెడ్డిగూడెం మండలంలో చల్లావారిగూడెం (తాడువాయి)లో 10 వేల కుటుంబాలకు ఇళ్ళు నిర్మిస్తున్నారు. గిరిజనులకు షెడ్యూల్ మండలాల్లో నిర్మిస్తున్నారు. రెండేళ్ళు కాకుండానే ఇల్లంతా వాన కురుస్తున్నది. గతంలో మేం పూరిపాకలో వుండేవాళ్ళం. ఇల్లంతా వాన కురిసేది. కురిసేచోట పాత్రలు పెట్టేవాళ్ళం. నేడు కాంక్రీట్ బిల్డింగ్‌లో పాత్రలు పెట్టుకున్నాం. తేడా ఏముందన్న నిర్వాసితుల ప్రశ్నకు పాలకులే జవాబివ్వాలి. 2013 భూసేకరణ చట్టం ప్రకారం 25 సౌకర్యాలతో కాలనీలు నిర్మించాలంటున్నా వాటి జాడే లేదు. ఇప్పటికీ పలు భవనాలు పునాది స్థితిలోనే ఉన్నాయి. పూర్తయ్యాయని చెప్పిన చోట మంచినీళ్ళు కూడా లేక అల్లాడుతున్నారు. వేలేరుపాడు మండలం బోరెడ్డి గూడెం గ్రామస్తులకు జీలుగుమిల్లి మండలంలో నిర్మించిన కాలనీలో 3 రోజుల వరకు నీరు రాకపోవడంతో పొరుగున రైతు బోరు నుండి నాల్గో రోజు నీళ్ళు తెచ్చుకున్నారు. కాలనీకో వీధిలైటు అన్నా పలు చోట్ల ఒక్క లైట్ వెలుగుతున్నది. అత్యధిక చోట్ల అంతర్గత రహదారులు నిర్మించలేదు. పోలవరం మండలం కొరుటూరు కాలనీకైతే లింకు రోడ్డు కూడా లేక అనేక ఇక్కట్లకు గురవుతున్నారు. కాలనీల్లో ఎక్కడా అంగన్‌వాడీ కేంద్రాలు, బడులు, పి. హెచ్.సి లు ప్రారంభం కాలేదు. దీంతో విద్య, వైద్యం అందని ద్రాక్షగా ఉంది. జీలుగుమిల్లి కాలనీలకు చెందిన వారు 7 కిలోమీటర్ల దూరంలోని తాడువాయి పాఠశాలకు వెళ్ళలేక చదువులు చాలిస్తున్నారు. గతంలో ఎత్తైన పాపికొండలపై జీవించారు తెల్లదిబ్బల గ్రామస్తులు. నేడు చెరువులో కాలనీ నిర్మాణంతో నిత్యం నీళ్ళు నిలిచిపోతున్నాయి. చివరికి చనిపోయిన వారికి అంత్యక్రియలు చేయడానికి సైతం శ్మశాన భూమి కేటాయించక పోవడంతో వారి ఆక్రోశం వర్ణనాతీతం. సిరివాక, సరుగుడు, తల్లవరం, పల్లపూరు, రామన్నగూడెం, పలు గ్రామాల వారికి శ్మశానవాటిక లేక ఆందోళన చేయగా...భూములైతే చూపించారుగానీ వాటికి దారులు లేవు. స్థానిక గిరిజనుల సాగులో ఉన్న భూములను గిరజనేతర భూస్వాములు... అధికారులు, ప్రజా ప్రతినిధులతో కుమ్మక్కై తప్పుడు రికార్డులతో పరిహారం పొందారు. పలు చోట్ల ఆ భూములే నిర్వాసిత గిరిజనులకు అంటగట్టారు. ఘర్షణలు తలెత్తిన చోట తమకు సంబంధం లేదన్నట్టు అధికారులు చేతులెత్తేశారు. కొరుటూరు గ్రామస్తుల భూమి నేటికీ వివాదాల్లో ఉంది. పలుచోట్ల పాత భూయజమానులే కౌలు పేరుతో భూములు తమ గుప్పెట్లో ఉంచుకున్నారు. అన్నింటికీ మించి ఉపాధి కల్పనపై నిర్వాసితులకు జీవనం పొందడమే దుర్లభమై పోయింది. ఇప్పటికే యాంత్రీకరణతో వ్యవసాయ పనులు స్థానికులకే తగ్గిపోయాయి. నేడు వారక్కడికి చేరడంతో పనులు దొరకడమే గగనమవుతుంది. ఉపాధి హామీ పనులు చూపడానికి కూడా 'మా మండలంలో మీ జాబ్ కార్డులు లేవు. మీ గ్రామాలు గుర్తింపు లేద'ంటూ నిరాకరిస్తున్నారు. చట్టం చెప్పినట్లు ఇంటికో ఉద్యోగం అన్న మాట కాగితాలకే పరిమితం అయ్యింది. చివరికి ఎస్టీ సర్టిఫికెట్లు జారీ చేయటంలో సైతం రికార్డులు మా దగ్గర లేవనే పేరుతో తిప్పుతున్నారు. ఎస్సీ, ఎస్టీలకు ఇచ్చే ఉచిత విద్యుత్‌ను సైతం నిరాకరిస్తున్నారు. ఇప్పుడు వరద గోదావరంత కష్టాలున్న నిర్వాసితులకు పునరావాసంతో మాకు సంబంధం లేదంటూ కేంద్రం, వారు నిధులిస్తేనే మీకు పునరావాసం అంటున్న రాష్ట్ర ప్రభుత్వంపై వారు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. ఈ తరుణంలో సిపిఎం చేపట్టిన మహా పాదయాత్ర వారికి కొండంత ధైర్యాన్నిచ్చింది. ఐక్యంగా పోరాడితేనే పునరావాసం దక్కుతుందని నిర్వాసితులకు నచ్చజెప్పింది. పోరు కేక పోరుబాటగా మార్చడమే పరిష్కారంగా మహా పాదయాత్ర ద్వారా నిర్వాసితుల్ని చైతన్యపరిచింది. ఆ బాటే వారికి పునరావాసపు బాటలు వేస్తుంది.

## ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడుగా పొలవెని బిక్షపతి నియామకం



శంకరపట్నం జూలై 14 ప్రజాపాలన రిపోర్టర్: తెలంగాణ ముదిరాజ్ మహాసభ శంకరపట్టణం మండల అధ్యక్షుడుగా లింగాపూర్ గ్రామానికి చెందిన పొలవెని బిక్షపతిని నియమించారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షుడు గుర్రాల మల్లేశం శుక్రవారం నియామక పత్రాన్ని పొలవేని బిక్షపతికి అందజేశారు. ఈ సందర్భముగా గుర్రాల మల్లేశం మాట్లాడుతూ రాష్ట్రములో అత్యధిక జనాభా కలిగి వున్నా ముదిరాజులు రాజకీయ చైతన్యాన్ని నింపుకోవాలన్నారు. సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా, విద్యాపంరంగా అభివృద్ధి చెందాలంటే ముదిరాజులు సంఘ కార్యకలాపాలలో పాలుపంచుకోవాలని, రాజకీయ చైతన్యముతో భాగస్వామ్యులు కావాలన్నారు. నియామకమైన పోలవెని బిక్షపతినీ అభినందిస్తూ ముదిరాజులని ప్రోత్సహిస్తూ, కుల సంఘ బలోపేతానికి కృషిచేయాలని సూచించారు. ఈ నియామకానికి సహకరించిన తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా యువత అధ్యక్షుడు పండుగ బాలు ముదిరాజ్, జడ్పీటీసీ సభ్యులు గీకురు రవీందర్ కి, మానకొండూర్ నియోజకవర్గం యువత ఇంచార్జ్ గుళ్ల రాజుకి బిక్షపతి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు బల్ల సత్తయ్య, మాజీ జిల్లా ఫిషరీస్ కార్పొరేషన్ ఛైర్మెన్ పోలు లక్ష్మణ్, రామడుగు మార్కెట్ కమిటీ ఛైర్మెన్ మామిడి తిరుపతి, కరీంనగర్ నియోజక వర్గ ఇంచార్జ్ పండుగ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణా పరివాహక ప్రాంతం ప్రశ్నార్థకం..!

(మొదటి పేజీ తరువాయి)

నాగార్జునసాగర్ 312.05 టీఎంసీల నీరు ఉండాల్సి ఉండగా ప్రస్తుతం 165.31 టీఎంసీలకు నీటి నిల్వలు చేరుకున్నాయి. ప్రధానప్రాజెక్టులను పరిశీలిస్తే శ్రీశైలం జలవిద్యుత్ కు నీటి సరఫరా చేయడంతో పాటుగా ఎడమకాల్వద్వారా నల్గొండజిల్లాలోని 2లక్షల 70 వేల ఎకరాల ఆయకట్టుకు నీరు అందించాల్సి ఉంది.అలాగే 212 ఫ్లోరైడ్ ప్రభావిత గ్రామాల తాగునీరు ఈ ప్రాజెక్టు పైనే ఆధారపడాల్సి ఉంది. నాగార్జున సాగర్ ఎడమకాలువ రాష్ట్రంలో 179 కిలోమీటర్లు ప్రయాణిస్తూ పసిడి పంటలను పండిస్తోంది.ఈ కాలువ నీటితో నల్గొండలో 3లక్షల 72వేల 970 ఎకరాలకు సాగునీరు అందటంతో పాటుగా ఖమ్మం లో 3లక్షల 46వేల 769 ఎకరాలకు నీరు అందిస్తోంది. జూరాల ప్రాజెక్టు కుడి కాలువ ద్వారా గద్వాల, అలంపూర్ లో లక్షా 20వేల ఎకరాలు, ఎడమకాలువతో కొల్లాపూర్, ఆత్మకూరు, వనపర్తిలో 64వేల ఎకరాలకు నీరు అందిస్తోంది. అలాగే కృష్ణా నది ఉపనదులు మరో 7నుంచి 9 లక్షల ఎకరాలకు నీరు అందించాల్సి ఉంది. ప్రస్తుత వర్షాబావ పరిస్థితుల్లో కృష్ణా పరివాహక ప్రాంతాల వ్యవసాయ క్షేత్రాలకు సాగునీరు ప్రశ్నార్థకమైంది. వర్షాలు కురవని పక్షంలో 2002 నించి 2016 వరకు వచ్చిన వరుస కరువులు పునరావృత్తం అయ్యే అవకాశాలు అధికంగా ఉన్నాయి.

## రాయలసీమ పరిరక్షణ స్టూడెంట్ ఫెడరేషన్(ఆర్ పి ఎస్ ఎఫ్) బి.సి బాయ్స్ హాస్టల్ కమిటీ ఎన్నిక



ఆదోని ప్రజాపాలన ప్రతినిధి: ఆదోని పట్టణంలో రాయలసీమ పరిరక్షణ స్టూడెంట్ ఫెడరేషన్(ఆర్ పి ఎస్ ఎఫ్) నూతన కమిటీని రాష్ట్ర ఉపాధ్యక్షులు నవీన్ కుమార్,జిల్లా కార్యదర్శి బాలు,డివిజన్ అధ్యక్షులు ప్రదీప్,కార్యదర్శి వంశీ ఆధ్వర్యంలో కమిటీని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా రాయలసీమలోని విద్య వెనుకబాటుతనం గురించి ప్రదీప్,జిల్లా కార్యదర్శి బాలు, సహాయ వంశీ మాట్లాడుతూ చదువుకోవాలని ఆసక్తి ఉన్న విద్యార్థులు, చదువు పూర్తి చేసుకున్న విద్యార్థులు వలసలు వెళ్లే పరిస్థితి ఏర్పడ్డాయి అని ఒక విద్యారంగమే కాదు అన్ని రంగాలలో రాయలసీమ ఎప్పుడు అదమ స్థానంలోనే ఉంది ఇక్కడ విద్యారంగం కుంటుపడడానికి పాలకుల నిర్లక్ష్యమే అతి పెద్ద కారణం. అందుకోసమే రాయలసీమలోని విద్యార్థుల ను దృష్టిలో ఉంచుకొని రాయలసీమకు రావాల్సిన హక్కులు శ్రీబాగ్ ఒప్పందం మరియు నీటి సదుపాయాలు రాయలసీమ సమగ్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేయాలి లేనియెడల రాయలసీమ పరిరక్షణ స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఆర్.డి.యస్ కుడి కాలువను 8 టి.ఎం.సి ల కొరకు,నీళు,, నిధులు,విద్య,వైద్యం కోసం పోరాటానికి సన్నద్ధమయామని రాయలసీమ పరిరక్షణ స్టూడెంట్ ఫెడరేషన్(ఆర్ పి ఎస్ ఎఫ్) బి.సి బాయ్స్ హాస్టల్ కమిటీ ఎన్నిక సందర్భంగా హాస్టల్ అధ్యక్షుడు జాన్,రాకేష్ పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ హాస్టళ్లకు సొంత భవనాలు కేటాయించాలి అలాగే మైనింగ్ కళాశాల నిర్మించాలి అని,ప్రభుత్వ విద్యా సంస్థలు నెలకొల్పాలి అని పిలుపునిస్తూ రాయలసీమ పరిరక్షణ స్టూడెంట్ ఫెడరేషన్ నూతన కమిటీని 20 మంది విద్యార్థులతో కమిటీని ఎన్నిక చేశారు.కమిటీ సభ్యులు లోకేష్,మహేష్,రవి,సాయి శివ,అశోక్,రవి,నబి రసూల్ తదితరులు ఉన్నారు.

## గడపగడపకు -మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



వీరులపాడు జూలై 14 ప్రజా పాలన ప్రతినిధి: మండ లంలోని పల్లెంపల్లి గ్రామంలో గడపగడపకు -మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శాసనసభ్యులు డా క్టర్ మొండితోక జగన్ మోహన్ రావు శుక్రవారం ప్రతి గడ పకు వెళ్లి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథ కాలను వివరిస్తూ - ప్రజల సమస్యలనుఅడిగి తెలు సుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం బలహీన వర్గాలకు అండగా నిలుస్తుందని.. వారి జీవి తాలకు భరోసా కల్పిస్తూ.సంక్షేమ పథకాలను అమ లు చేస్తున్నట్లు తెలిపారు. వైయస్ జగన్ నా ఎస్టీ, నా ఎస్సీ, నా బీసీ, నా మైనారిటీ లు అంటూ వారిని సొం త కుటుంబ సభ్యుల మాదిరిగా పరిగణిస్తూ మా ట్లాడతారని గుర్తు చేశారు. బలహీన వర్గాలకు వైయస్సా ర్ కాంగ్రెస్ పార్టీ వెన్నుదున్నుగా నిలుస్తుందని చెప్పారు.జగనన్న ప్రభుత్వంలో అన్ని వర్గాల.అన్ని రం గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని చెప్పారు. ప్రజలకు మంచి చేస్తున్న ప్రభుత్వం కాబట్టే ధైర్యంగా ప్రజల ఇం టి ముందుకు వెళ్లి మా ప్రభుత్వం చేస్తున్న మంచి ఇది అని సగర్వంగా చెబుతున్నామన్నారు ఈ కార్యక్రమం లో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వాలంటీర్లు, సచివాలయ సి బ్బంది తదితరులు పాల్గొన్నారు

## భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య



జగ్గయ్యపేట జూలై 14 ప్రజా వలన ప్రతినిధి:భవిష్య త్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా పట్టణం 8వ వా ర్డు తొర్రగుంటపాలెంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మేక వెంకటేశ్వర్లు చిలుకూరి కార్తీక్ ఆ ధ్వర్యంలో భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం నిర్వ హించారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ ఇన్చార్జి శ్రీ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన వార్డు ప్రజలకు భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను ప్రజలకు అందజేసి వి వరించారు ఈ కార్యక్రమంలోమేక వెంకటేశ్వర్లు, మై నేని రాధాకృష్ణ, నకిరకంటి వెంకట్, పేరం సైదేశ్వర రావు, , గవిని శ్రీను, రావెళ్ళ రమేష్, షేక్ మౌలాలి త దితరులు పాల్గొన్నారు

## జగనన్న పాలనలో అన్ని సంక్షేమ పథకాలు ప్రజల ఇంటి ముంగటే :ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్ రావు



చందర్లపాడు జూలై 14 ప్రజాపాలన ప్రతినిధి మండల పరిధిలోని వెలది కొత్తపాలెం కాసరబాధ గ్రామాలలో జగనన్న సురక్ష క్యాంపులను ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్ రావు పాల్గొని అర్జీదారులకు సంబంధిత ధ్రువపత్రాలను అందజేశారు ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న పాలనలో అ న్ని సంక్షేమ పథకాలు ప్రజల ఇంటి వద్దకే వచ్చి అం దిస్తున్నారని ఆయన తెలిపారుసంక్షేమ పథకాలకు అర్హులను గుర్తించి దరఖాస్తు చేయించడం. ఆపద స మయాల్లో అండగా నిలవడం ఒకటో తేదీ తెల్లవారు జామునే అవ్వ తాతల తలుపు తట్టి పింఛను డబ్బు చేతికి అందించి వారి ఆశీస్సులు పొందుతున్న వాలం టీర్ల పనితీరు అభినందనీయం అన్నారుజగనన్న సు రక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవా లనిసర్టిఫికెట్ల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా దరఖాస్తు చేసుకున్న వెంటనే.. వారికి సత్వరమే సర్టిఫికెట్లు అందేలా రాష్ట్ర ప్రభుత్వం జ గ నన్న సురక్ష ను ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తుందన్నా రు ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికా రులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యక ర్తలు పాల్గొన్నారు

## తెదేపాను గెలిపించేందుకు ఎన్నారైలు నడుం కట్టాలి




నరసాపురం, జూలై 14 (ప్రజాపాలన ప్రతినిధి) : రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెదేపా పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీ ఎమ్మెల్సీ టి. దశరథ జనార్ధన్, పశ్చిమ గోదావరి జిల్లా జడ్పీ మాజీ ఛైర్మన్ ముళ్ళపూడి బాపిరాజు, పుత్తూరు తెదేపా ఇంచార్జి గాలి భానుప్రకాష్ చిత్తూరు పార్లమెంట్ అధ్యక్షుడు పులివర్తి నాని లు అన్నారు. అమెరికాలోని చార్లెట్ నగరంలో శుక్రవారం తెలుగుదేశం పార్టీ అభిమానుల ఆధ్వర్యంలో మీట్ విత్ గ్రేట్ కార్యక్రమం నిర్వహించారు. నరసాపురం నియోజకవర్గ తెదేపా సీనియర్ నాయకుడు కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో జనార్ధన్, బాపిరాజు, ప్రకాష్, నానిలు ముఖ్య అతిథిలుగా పాల్గొని మాట్లాడుతూ ఎన్టీఆర్, చంద్రబాబు నాయుడులు తీసుకువచ్చిన ప్రభుత్వ పథకాలు, ఇంజనీరింగ్ కళాశాలల వల్ల యువత బాగా చదువుకొని అమెరికా తదితర అభివృద్ధి చెందిన దేశాలలో స్థిరపడ్డారని అన్నారు. 2024 ఎన్నికలను లక్ష్యంగా పెట్టుకోవాలని దిశానిర్దేశం చేసారు. ఎన్టీఆర్ సినీ జీవితంలోనే కాదు నిజ జీవితంలో కూడా హీరోనని అన్నారు. తెలుగుదేశం పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లిన విధానం, రాజకీయ విలువలు, చంద్రబాబు నాయుడు చేసిన ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అభివృద్ధి, పారదర్శక పరిపాలన తదితర విషయాలపై వారు మాట్లాడారు. తెలుగుదేశం పార్టీని 2024లో తిరిగి అధికారంలోకి తీసుకు వచ్చేందుకు చంద్రబాబుని మళ్ళీ ముఖ్యమంత్రిని చేసేందుకు ఎన్నారైలు నడుంకట్టి వ్యూహాత్మకంగా ఇండియాలో ఉన్న తమవారిని సన్నద్ధం చేయాలని ఎన్నారై టీడీపీ కార్యకర్తల్లో వారు స్ఫూర్తిని నింపారు.

## రైలు పునరుద్ధరణ కొరకు ఎంపీకి బండారు వినతి



నరసాపురం, జూలై 14 (ప్రజాపాలన ప్రతినిధి) :గత నెల 19 వ తేదీనుండి నిలిపివేసిన నరసాపురం - గుంటూరు (17282) పాస్ట్ ప్యాసింజర్ రైలును విజయవాడ వరకు నడిపే విధంగా చర్యలు తీసుకోవాలని నరసాపురం ఎంపీ కనుమూరి రఘురామకృష్ణంరాజుకు నరసాపురం మాజీ ఎమ్మెల్యే బండారు మాధవనాయుడు వినతిపత్రం అందజేశారు. నరసాపురం - గుంటూరు ( నెం 17282) పాస్ట్ ప్యాసింజర్ రైలును విజయవాడల గుంటూరుల మధ్య ట్రాక్ మరమ్మత్తుల నిమిత్తం జూన్ 19 నుండి నిలుపుదల చేశారని ఈ రైలులో వందలాది మంది ప్రజలు, చిరు వ్యాపారులు, విద్యార్థులు, విజయవాడలో చికిత్స నిమిత్తం నరసాపురం పరిసర ప్రాంతాల నుండి ప్రజలు నిత్యం ప్రయాణం సాగిస్తుంటారని ఈ రైలును రద్దు చేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ సమస్యను దృష్టిలో ఉంచుకొని గుంటూరు పాస్ట్ ప్యాసింజరు రైలును ప్రస్తుతానికి విజయవాడ వరకు నడిపే విధంగా చర్యలు తీసుకోవాలని ఎంపి రఘురామ కృష్ణంరాజుకు బండారు మాధవనాయుడు వినతిపత్రం సమర్పించారు. దీనిపై ఎంపీ స్పందిస్తూ రైల్వేశాఖ అధికారులతో సంప్రదించి గుంటూరు పాస్ట్ ప్యాసింజర్ విజయవాడ వరకు నడిచేలా చర్యలు తీసుకోవాలని కోరతామని తెలిపారు.

## జగ్గంపేట వాలంటీర్స్ ఆర్థిక సాయం



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి.జగ్గంపేట వాలంటీర్ కుటుంబంలో ఒకరు అయిన రక్కిసు మల్లీశ్వరి ఇటీవలే ప్రమాదానికి గురి అయిన విషయం అందరికి తెలిసిందే..అయితే ఆ కుటుంబం ఆర్థికంగా ఇబ్బంది పడుతూండటం వల్ల జగ్గంపేట వాలంటీర్స్ అందరూ మంచి మనసుతో ముందు కు వచ్చి ఆ కుటుంబానికి 11,100 రూపాయిలు ఆర్థిక సాయం చేయటం జరిగింది.ఈ సహాయ నిమిత్తం జగ్గంపేట వాలంటీర్స్ మరియు సచివాలయం సిబ్బంది మరియు జగ్గంపేట ఎంపీటీసీ ఆకుల శ్రీధర్ మరియు జగ్గంపేట వైయస్సార్ సేవాదల్ కన్వీనర్ కీలపర్తి వీరబాబు మరియు ఇతరులు వీరందరి సహాయ సహకరాలతో ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం చేయటం తో పాటు మేము ఉన్నాం అని భరోసా ఇవ్వటం జరిగింది.

## జనసేన కార్యదర్శి కొట్టేసాయి చేతివాటం ప్రదర్శించటంపై మండిపాటు



ప్రజాపాలన న్యూస్ శ్రీకాళహస్తి :తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి జనసేన కార్యదర్శి అయినటువంటి కొట్టేసాయి గారిని వన్ టౌన్ సీఐ అంజు యాదవ్ గారు పబ్లిక్ లో తన చేతివాటాన్ని ప్రదర్శించడాన్ని ఖండిస్తూ , ఆంధ్ర రాష్ట్ర పోలీస్ వ్యవస్థకు మచ్చ తెచ్చే విధంగా నడుచుకుంటున్న సీఐ అంజు యాదవ్ గారిపై వెంటనే చట్టరీత్యాచార్యులు తీసుకోవాలని జై భీమ్ ఆర్మీ తరపున డిమాండ్ చేస్తున్నాము. కొట్టే సాయి గారికి న్యాయం జరిగేంత వరకు అండగా ఉంటామని మా జై భీమ్ ఆర్మీ తరఫున పూర్తి మద్దతు తెలియజేస్తున్నాము . ఈ కార్యక్రమంలో జై భీమ్ వ్యవస్థాపకులు పులి శ్రీకాంత్, జై భీమ్ ఆర్మీ లీగల్ అడ్వైజర్ పుష్పలత గారు, పట్టణ అధ్యక్షులు కన్నలి రమేష్ ,కుంపటి చలపతి, తలిశెట్టి సాయి తదితరులు పాల్గొన్నారు.....

## డి ఎం సారు ఆర్టీసీ బస్టాండ్ లో ఉన్న సమస్యలను పరిష్కరించండి



ప్రజాపాలన న్యూస్ శ్రీకాళహస్తి శ్రీకాళహస్తి..ఆర్టీసీ బస్టాండ్లో సామాన్య ప్రయాణికుల పరిస్థితి అగమ్య గోచరంగా మారుతుందని స్థానిక ప్రయాణికులు వాపోతున్నారు.ఆర్టీసీ బస్టాండ్లో కనీస భద్రత లేదని విద్యార్థులకు అడ్డాగా మారుతుందని.. కనీసం కొన్ని ఫ్యాన్లు మరమత్తులైన బాగు చేయలేని పరిస్థితుల్లో ఆర్టీసీ బస్టాండ్ లోసమస్యలు నెలకొని ఉన్నాయని.. సమస్యలు పరిష్కరించాలని ప్రయాణికులు కోరుతున్నారు. ఇక బస్టాండ్ లో ఉన్న బాత్రూంలు పరిస్థితి చూస్తే కుళాయిలు కూడా సక్రమంగా పనిచేయడం లేదని వాపోతున్నారు. ఇకనైనా ఆర్టీసీ అధికారులు స్పందించి బస్టాండ్లో ప్రయాణికుల సౌకర్యార్థం సౌకర్యాలు కల్పించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## విజయవాడలో ఉపా, ఎన్ ఐ ఏ లను రద్దు చేయాలని ధర్నా చౌక్ లో జరిగే మహాధర్నాను విజయవంతం చేయండి



పల్నాడు జిల్లా .నరసరావుపేట. జూలై 14 (ప్రజాపాలన ప్రతినిధి.):ఉపా, ఎన్ఐఏ లను రద్దు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తూ 15-7-2023 ఉదయం 10 గంటలకు విజయవాడ ధర్నా చౌక్ లో జరిగే మహా ధర్నా ను విజయవంతం చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ 14-7-2023 నరసరావుపేట ఎన్ జి ఓ హెూం లో జరిగిన కరపత్రాల ఆవిష్కరణ. ఈకార్యక్రమంలో కంబాల ఏడుకొండలు, శిఖనం సాంబయ్య (ప్రగతిశీల కార్మిక సమాఖ్య) సిలార్ జక్కా బ్రహ్మయ్య (కులనిర్మూలనా పోరాట సమితి) జై భీమ్ భారత్ పార్టీ నరసరావుపేట నియోజకవర్గం ఇంచార్జ్ గోదా జాన్ పాల్,గేరపాటి మోహన్ రావు జై భీమ్ భారత్ పార్టీ మాల మహానాడు పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు కోంద్రు విజయ్,దార్ల యర్రయ్య మాలమహానాడు వినుకొండ గౌరవాధ్యక్షులు ,కూచిపూడి రమేష్ (దళిత సంక్షేమ సంఘం) కోటా రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికులకు సంఘీభావం తెలిపిన జిల్లా రైతు సంఘం నాయకులు

**పంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ప్రభుత్వానికి డిమాండ్**



బోనకల్ ,జూలై 14 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిషత్ కార్యాలయం నందు 9వ రోజు కొనసాగుతున్న పంచాయతీ కార్మికుల దీక్షను శుక్రవారం జిల్లా రైతు సంఘం నాయకులు సందర్శించి సంఘీభావం తెలియజేశారు. రైతు సంఘం జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు మాదినేని రమేష్, బొంతు రాంబాబు మాట్లాడుతూ న్యాయమైన పంచాయతీ కార్మికుల డిమాండ్స్ ని వెంటనే పరిష్కరించాలని, ప్రభుత్వం ఇన్ని రోజులు తాత్సారం చేయకూడదని ,మరికొన్ని రోజులు సమ్మె కొనసాగితే గ్రామాలన్నీ కంపుకొడతాయని, అక్కడ వరకు రాకుండా కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంఘీభావం తెలిపిన వారిలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చింతలచెరువు కోటేశ్వరరావు, మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరావు, ఎంపీపీ కంకణాలసౌభాగ్యం,జడ్పిటిసి మోదుగు సుధీర్ బాబు ,ఎంపీటీసీలు జొన్నలగడ్డ సునీత,కందిమల్ల రాధ,సిపిఎం మండల కమిటీ సభ్యులు ఏడు నూతల లక్ష్మణరావు,నోముల పుల్లయ్య, గుగులోతు పంతు గుడ్డురి ఉమ, బంధం శ్రీనివాస్, పిల్లలమర్రి అప్పారావు, కందికొండ శ్రీను,దొప్ప కొరివి ,కిలారు సురేష్ ,తుళ్లూరు రమేష్, శాఖ కార్యదర్శి బండి శ్రీను,డాక్టర్ గోపి,హరికిషన్ రావు, దొండపాటి సత్య నారాయణ,తాళ్లూరి బాబు , ఏసు పోగు బాబు ఉన్నారు.

## బంచరాయి భూములకు పట్టాలు ఇవ్వాలని కోరుతూ గిరిజన సంఘం ఆధ్వర్యంలో తాసిల్దార్ కు వినతి పత్రం



బోనకల్ జూలై 14 ప్రజా పాలన ప్రతినిధి:ఎన్నో ఏళ్లుగా గిరిజనులు సాగు చేసుకుంటున్నా బంచరాయి భూములకు ఇంతవరకు ప్రభుత్వం పట్టాలు అందజేయలేదని, బంచరాయి భూములు సాగు చేసుకుంటున్న నిరుపేద గిరిజన రైతులకు రైతు బంధు, రైతు బీమా వంటి ప్రభుత పధకాలు అందుకోలేకపోతున్నారని గిరిజనుల వివిధ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని గిరిజన సంఘం ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు గుగులోతుపంతు శుక్రవారం మండల తాసిల్దార్ కు గిరిజన సమస్యలు వివరిస్తూ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా నాయకులు బానోతు నాగేశ్వరరావు , లావూరి వెంకటేశ్వర్లు, గుగులోతు నరేష్ ఉన్నారు.

## ఈటెల రాజేందర్ ను కలిసిన రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్ బిపి నాయక్



బోనకల్ జూలై 14 ప్రజా పాలన ప్రతినిధి: భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్, జాతీయ కార్యవర్గ సభ్యులు, హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ ని శుక్రవారం రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్, యువనేత బీపీ నాయక్ హైదరాబాదులోని వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. వారితో పాటుగా జిల్లా బిజెపి నేతలు వైరా అసెంబ్లీ నెల్లూరి కోటేశ్వరరావు, యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు దుద్దుకూరి కార్తీక్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి రైతులకు క్షమాపణ చెప్పాలి..: తల్లాడలో సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర



తల్లాడ, జులై 14 (ప్రజా పాలన న్యూస్): పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి తక్షణమే రైతులకు క్షమాపణ చెప్పాలని సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు నిరసనగా టిఆర్ఎస్ ఆధ్వర్యంలో తల్లాడలో రైతులతో కలిసి ఆయన భారీ ర్యాలీ నిర్వహించి మాట్లాడారు. నాడు కరెంటు కోతల వల్ల కరెంటు కోసం రాత్రి సమయాల్లో సైతం రైతులు పోలాల్లో గట్లపై ఏవిధంగా ఎదురుచూశారో పంట పొలాల్లో గుడిసెల్లో రాత్రి కరెంటు కష్టాలను ప్రతిబింబించేలా వివరించారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ చైర్మన్ రాయల వెంకటశేషగిరిరావు, ఎంపీపీ దొడ్డ. శ్రీనివాసరావు, రైతు బంధు మండల అధ్యక్షులు దుగ్గిదేవర. వెంకటలాల్, వైరా వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ దూపాటి. భద్రరాజు, సర్పంచ్లు తూము. శ్రీనివాసరావు, కోసూరి. వెంకట నరసింహారావు, జొన్నలగడ్డ. కిరణ్ బాబు, శీలం. కోటరెడ్డి, పట్టణ అధ్యక్షులు జి. వి. ఆర్, సొసైటీ డైరెక్టర్లు కంపాటి. జమలయ్య తదితరులు పాల్గొన్నారు.

## అలంకరణ ప్రాయంగా మిగిలిపోయిన సీసీ కెమెరాలు

**అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ తీసుకొని సిసి కెమెరాల మరమ్మత్తులు నిర్వహించాలని ఆయా ప్రాంతాల ప్రజల డిమాండ్**



బోనకల్ జూలై 14 ప్రజా పాలన ప్రతినిధి:నేర నియంత్రణలో ముఖ్య భూమిక పోషిస్తున్న సీసీ కెమెరాలు మండల కేంద్రము,మండలంలోని గ్రామాల్లో సీసీ కెమెరాలు ఎంతో డబ్బులు ఖర్చు చేసి ఏర్పాటు చేశారు. స్థానిక ప్రజాప్రతినిధులు,పోలీస్ వారు ప్రస్తుతం మండల కేంద్రంలో కానీ గ్రామాల్లో కానీ కొన్ని ప్రాంతాల్లో సీసీ కెమెరాలు పనిచేయడం లేదు. వందమంది పోలీసు వారికి సమానం ఒక సీసీ కెమెరా అని పోలీసు ఉన్నత అధికారులు చెబుతూ సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. కానీ వాటి పర్యవేక్షణ మరిచారు. నేర నియంత్రణ కోసం పోలీస్ శాఖ వారు ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు నిర్వహణ లేమి తో నిద్రపోతున్నాయి. నేర నియంత్రణలో భాగంగా రోడ్డు ప్రమాదాలు, ఆయా ప్రాంతాల్లో దొంగతనాలు జరిగినప్పుడు ముఖ్య భూమిక పోషించే సీసీ కెమెరాలు పనిచేయకపోవడం వల్ల ప్రమాదాలకు బాధ్యులైన వారిని, దొంగతనాలకు పాల్పడిన దొంగలను గుర్తించడం కష్టతరంగా మారింది. పోలీసులకు. మండలంలో పలు ప్రాంతాల్లో సీసీ కెమెరా ఏర్పాటు పోలీస్ స్టేషన్ కు అనుసంధానం చేసిన కూడా కొన్ని ప్రాంతాల్లో సీసీ కెమెరాలు పనిచేయకపోవడం వల్ల పలు రకాల దొంగతనాలు, మరి ఇతర దొంగతనాలకు తావునిస్తున్నాయి.ఇతర గొడవలు జరిగినప్పుడు సీసీ కెమెరాలు ఏర్పాటు వల్ల పోలీసు వారు కొంతవరకు నియంత్రించ గలిగారు. కానీ గ్రామాల్లో మాత్రం సీసీ కెమెరాలు అలంకారణప్రాయంగా మాత్రమే ఉన్నాయని పలు గ్రామాల ప్రజల ఆరోపిస్తున్నారు. అధికారులకు గ్రామ ప్రజాప్రతినిధులు కలగజేసుకొని నేర నియంత్రణ ముఖ్యపాతన పోషిస్తున్న సీసీ కెమెరాలు, మరమ్మత్తులు అవసరమైన చోట్ల ఏర్పాటును చేయవలసిందిగా మండలంలోని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## ఉప్పల్లో ప్రజా సమస్యలపై ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి పాదయాత్ర





మేడిపల్లి, జూలై 14 (ప్రజాపాలన ప్రతినిధి) : నమస్తే ఉప్పల్ మీ కోసం మీ ఎమ్మెల్యే పాదయాత్రలో భాగంగా 10వ రోజు ఉప్పల్ డివిజన్లోని హనుమసాయి నగర్, విజయపురి, న్యూవిజయపురి, శాంతినగర్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కలిసి ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి ప్రజా సమస్యలు తెలుసుకుంటూ పాదయాత్ర నిర్వహించారు. ఈ పాదయాత్రలో ఎమ్మెల్యే దృష్టికి వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర రెడ్డి, అరటికాయల భాస్కర్, మేకల మధుసూదన్ రెడ్డి, లేతాకుల రఘుపతి రెడ్డి, డాక్టర్ చారి డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు వేముల సంతోష్ రెడ్డి, సోమిరెడ్డి, పిట్టల నరేష్, శ్రీనివాస్, మహేందర్ రెడ్డి, చింతల నరసింహారెడ్డి, మస్క సుధాకర్, రాజు, స్థానిక కాలనీల వాసులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయంగా సామాజికంగా ఎదగాలని రంగారెడ్డి జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు బర్ల జగదీష్ యాదవ్



ఇబ్రహింపట్నం జూలై తేది 14 ప్రజాపాలన ప్రతినిధి:మంచాల మండలం కేంద్రంలోని శ్రీ మల్లికార్జున ఫంక్షన్ హాల్ లో అఖిల భారత యాదవ మహాసభ మంచాల మండల విస్తృతస్థాయి సమావేశం బద్దుల బాలరాజు యాదవ్ అధ్యక్షతన జరిగింది ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా అఖిలభారత యాదవ మహాసభ అధ్యక్షులు బర్ల జగదీష్ యాదవ్ పాల్గొనడం జరిగింది వారు మాట్లాడుతూ యాదవులు రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా ఎదగాలని కోరారు యాదవులు అందరూ ఐక్యమత్యంతో యాదవ కులాన్ని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వల ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను పొందాలని కోరారు యాదవులు ముఖ్యంగా విద్యారంగంలో ఉద్యోగ ఉపాధి రంగంలో వెనుకపడమని విద్యతోనే అన్ని అన్ని రంగాల్లో ముందుకు పోవడానికి మన యాదవ పిల్లలను ఉన్నత విద్యను చదివిచాలని కోరారు రాష్ట్ర జనాభాలో 18 శాతం ఉన్న యాదవులకు ఏ రాజకీయ పార్టీలు కూడా యాదవులకు రావలసిన వాటా ప్రకారం రాజకీయ పదవులు ఇవ్వట్లేదని విమర్శించారు మనం ఐక్యమత్యంగా ఉండి మనకు రావాల్సిన వాటా ప్రకారం ఎమ్మెల్యేల సీట్లు కానీ కార్పొరేషన్ చైర్మన్లు గాని ఎంపీలు ఎమ్మెల్సీలు స్థానిక సంస్థల ఎలక్షన్లలో మన వాటా ప్రకారం అన్ని రాజకీయ పార్టీలు మనకు కేటాయించే వరకు ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు అదేవిధంగా ఈరోజు యాదవుల బలోపేతం కోసం నూతన మండల కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది నూతన కమిటీ మండల అధ్యక్షుడిగా గజ్జి ఐలయ్య యాదవ్ ప్రధాన కార్యదర్శిగా వట్టి యాదయ్య యాదవ్, గార్లను నియమించడం జరిగింది అదేవిధంగా యువజన విభాగం మండల కమిటీని కూడా నియమించడం జరిగింది కమిటీ అధ్యక్షుడిగా కసారమోని రాజేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శిగా దోమ మధు యాదవులు నియమిచడం జరిగింది వారితో పూర్తి కమిటీ వేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పగడాల యాదయ్య యాదవ్, కసారమోని మల్లేష్ యాదవ్,జెనిగే వెంకటేశ్ యాదవ్,జెనిగే పాండు యాదవ్, ఎలిగ్గపల్లి శ్రీరామ్ యాదవ్, బురుగు ఐలయ్య యాదవ్, పోచమోని కృష్ణ యాదవ్, కసారమోని మహేందర్ యాదవ్ కసారమోని శ్రీశైలం యాదవ్, పొలమోని మహేష్ యాదవ్, పొలమోని టోనీ యాదవ్, మంథాని వీరేశ్ యాదవ్, బోగిని నర్సింహా యాదవ్, ఆవుల శ్రీను యాదవ్, బైకని మహేందర్ యాదవ్, ఆవుల ప్రశాంత్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కారం అయ్యేవరకు పోరాటం ఆగదు..: బీజేపీ నేత పొంగులేటి సుధాకర్ రెడ్డి



తల్లాడ, జులై 14 (ప్రజాపాలన న్యూస్): గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కారవాయేే అయ్యేంత వరకు తమ పోరాటం ఆగదని బిజెపి రాష్ట్ర నాయకులు సుధాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం తల్లాడలో చేస్తున్న కార్మికుల సమ్మెకు ఆయన సంఘీభావం ప్రకటించి మాట్లాడారు. కార్మికులకు భారతీయ జనతా పార్టీఅండదండగా ఉంటుందని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కి కార్మికుల గోడు వినిపించడం లేదా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు ఆపతి వెంకటరామారావు, నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

## యాచారం మండలం నానక్ నగర్ గ్రామానికి చెందిన పుసల సంఘం జిల్లా నేత బి అర్ ఎస్ లొ చేరిక



ఇబ్రహింపట్నం జూలై తేది 14 ప్రజాపాలన ప్రతినిధి:ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లొ జరుగుతున్న అభివృద్ధి ని చుసి అన్ని వర్గాల నాయకులు బి అర్ ఎస్ పార్టిలొ చెరుతున్నారు.ఈ రొజు జిల్లా బి అర్ ఎస్ అద్యక్షులు ఇబ్రహీంపట్నం శాసన సభ్యులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి సమక్షంలో పుసల సంఘము జిల్ల ఉపాధ్యక్షుడు పొలెపల్లి కోటయ్య బి అర్ ఎస్ లొ చెరడము జరిగింది.ఇబ్రహీంపట్నం శరవేగంగా మంచిరెడ్డి కిషన్ రెడ్డి గ అధ్వర్యంలో అబివృది లొ దుసుకపొతుంది.అన్ని వర్గాల ప్రజలను కంటికి రెప్పలా కాపాడె పార్టీ బి అర్ ఎస్ అని అందుకే అందరు బి అర్ ఎస్ ను అదరించలని కొరారు..త్వరలొ జరిగె ఎన్నికలలొ బిఆర్ ఎస్ పార్ది అత్యధిక స్తానలలొ గెలిచి అదికారన్ని నిలబెట్టుకుంది అని అలగే దాదపు లక్ష మెజర్టి తొ మంచిరెడ్డి కిషన్ రెడ్డి విజయం సాదింస్తడని దిమ వ్యక్తము చెసారు..ఈ కార్యక్రమం లొ నానక్ నగర్ పార్టి ఇన్ చార్జ మదుపు వెణుగొపాల్ రావు మాజి జెడ్పిటిసి రాంచంద్రయ్య ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ యువ నాయకులు బొర్ర రమెష్ (టిల్లు) గ్రామ కమిటి అద్యక్షలు నర్సింహ్మా తొ పాటు గ్రామ ముఖ్య నాయకులు పాల్గొన్నారు...

## ఘనంగా ఆషాడ మాసం మెహేంది వేడుక




మేడిపల్లి,జులై 14 (ప్రజాపాలన ప్రతినిధి) : బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని హేమనగర్, న్యూ హేమ నగర్, ఈదయ్య నగర్ కాలనీలలో సాయి కిట్టి పార్టీ సభ్యుల ఆధ్వర్యంలో సామూహిక లలిత సహస్రనామ పారాయణం, ఘనంగా ఆషాడ మాసం సామూహిక మెహిందీ వేడుక కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో ముత్తైదువులు ఈ కార్యక్రమంలో పాల్గొని భజన కార్యక్రమాలు కొనసాగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలను చేపట్టడం ఎంతో ఆనందదాయకమని ముఖ్యంగా నవరాత్రుల సమయంలో అమ్మవారి ప్రీతిపాత్రులు అయ్యేందుకు గాను ఈ పారాయణం వలన సుఖశాంతులు వెలసిల్లుతాయని వారు పేర్కొన్నారు. ఉదయం 11 గంటలకు ప్రారంభమైన ఈ పారాయణం సాయంత్రం నాలుగు గంటల వరకు కొనసాగింది.

## ఆశ అంగన్వాడీలతో సమావేశం నిర్వహించిన సర్పంచ్

**గ్రామ ప్రజలకు ఇండ్లలో దోమలు పెరగకుండా అవగాహన కల్పించాలని సూచన**



బోనకల్, జూలై 14 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలోని ఆళ్లపాడు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ అశ, అంగన్వాడీ లతో సమావేశం సర్పంచ్ మర్రి తిరుపతిరావు అధ్యక్షతన ఏర్పాటు చేశారు. శుక్రవారం నుంచి గ్రామ లో వర్షాకాలం శీజన్ వచ్చిందంటే ఇండ్ల ల లో ఉన్నా గాబులు, పాత్రలు, కొబ్బరి బొండాలు, పాతాకవరులు లలో వర్ష దారం వల్ల మురుగు నీళ్లు పేర్కొని దోమలు స్థావరాలు చేస్తాయి. దోమలు పేరగటంవల్ల వ్యాధి నిరోధకమైన వ్యాధులు వస్తాయి ఆని వాటిని అరికట్టేందుకు డివాటారింగు చేసి ప్రజలకు దోమలు పెరగకుండా ఆహగహన కల్పించాలని ప్రతి డోర్ తిరుగుతూ నివారణకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశం లో మూడు టిములు ఏర్పాటు చేశారు. టిములు వారిగా గ్రామం మొత్తం తిరాగాలని నిర్ణహిఉచారు. అనంతరం గ్రామం లో డివాటారింగు చేసారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మర్రి తిరుపతిరావు, పంచాయతీ కార్యదర్శి పరశురాం, ఆశా కార్యకర్త రత్నకుమారి, అంగన్వాడీ టీచర్లు హుసేన్ బీ, గౌరమ్మ పాల్గొన్నారు.

## ఇసుక మాఫియా ఆగడాలు

**అతివేగంతో ఇసుక ట్రాక్టర్ ఢీ కొట్టిన ప్రమాదంలో వ్యక్తి మృతి**



ప్రజాపాలన, వనపర్తి జిల్లా ప్రతినిధి, జులై 14: వనపర్తి జిల్లాలో రోజు రోజుకి ఇసుక మాఫియా ఆగడాలు పెట్రేగి పోతున్నాయి. ప్రశ్నించిన వారిపై దాడులకు వెనుకాడని సంఘటనలు వరంపరగా కొనసాగుతున్నాయి. ఇసుక ట్రాక్టర్లు అతివేగంతో రహదారులపై వెళ్లడంతో వాహనదారులు, ప్రయాణికులు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. గతంలో ఇసుక ట్రాక్టర్ల ప్రమాదంలో పలువు గాయలవ్వగా, మరికొందరు మృతి చెందారు. పెబ్బేరు మున్సిపాలిటీ పట్టణం సమీపంలో ఉన్న జాతీయ రహదారి ఆనంద్ భవన్ డాబా దగ్గర అతివేగంతో వస్తున్న ఇసుక ట్రాక్టర్ బైకును ఢీకొట్టిన సంఘటనలో గద్వాల జిల్లాకు చెందిన బొచ్చు చిన్న చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయంలోశాకంబరీ దేవి అలంకరణ



మధిర జూలై 14 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో శుక్రవారం నాడు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయము లో ఈ రోజున ఆషాడ మాస సందర్భంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం అధ్యక్షుడు కపిలవాయి జగన్మోహన్రావు మరియు కమిటీ సభ్యులు వారి ఆధ్వర్యంలో పూజారి శ్రీమాన్ శేషచార్యులు శాకంబరీ దేవి అలంకరణ ఘనంగా నిర్వహించారు. ఈ అలంకరణలో అన్ని రకముల కూరగాయలతో అమ్మవారిని అలంకరించారు ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయ అధ్యక్షుడు కపిలవాయి జగన్మోహన్రావు మాట్లాడుతూ ఈ మూడు రోజులు మన దేవాలయంలో ఆషాడమాస సందర్భంగా ఉత్సవాలు జరుగును కావున భక్తులందరూ పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారి సేవలో పాల్గొని తీర్థ ప్రసాదాలు అందించారు అనంతరం సాయంత్రం అయ్యప్ప స్వామి బృందం చే కనుల పండగ భజన కార్యక్రమము నిర్వహించారు కావున భక్తులందరూ పెద్ద ఎత్తున కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారని దేవాలయ కమిటీ తెలిపింది ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు

## చిలుకూరులో ఉచిత వైద్య శిభిరం



మధిర రూరల్ జూలై 14 ప్రజాపాలన ప్రతినిధి మండలం పరిధిలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ తరపున పి హెచ్ సీ దెందుకూరు వైద్యులు డా పృథ్వి ఆధ్వర్యంలో చిలుకూరు జిపి కార్యాలయంలో సర్పంచ్ నిడమానూరు సంధ్యవంశీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిభిరం ఏర్పాటు చేసి చిరువ్యాదులకు చికిత్స చేసి సీజనల్ వ్యాదులు గురించి ఆరోగ్య విద్య బోధించారు. అదే విధంగా గ్రామంలో ఉన్న హైస్కూల్ లో పిల్లలకు నులి పురుగుల నివారణ, డీ వార్మింగ్ టాబ్లెట్ లు యొక్క ప్రాముఖ్యత గురించి హెచ్ ఎం శంకర్ ద్వారా విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది లంకా కొండయ్య ఎఎన్ఎమ్ భారతి గ్రామ సెక్రటరీ మాధవి, ఆశ, సుధ ఐకేపీ సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రేస్ పార్టీ బలోపేతానికి కృషి చేద్దాం



ప్రజాపాలన, వనపర్తి జిల్లా ప్రతినిధి, జులై 14: కాంగ్రేస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని మాజీ మంత్రి చిన్నా రెడ్డి కోరారు. శుక్రవారం ఎంపీపీ మేఘా రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గ పరిధిలోని కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని పిలుపునిచ్చారు. ఈనెల 20న ఏఐసీసీ జాతీయ నాయకత్వం ఆధ్వర్యంలో కొల్లాపూర్ లో నిర్వహించే భారీ బహిరంగ సభకు జన సమీకరణ కోసం కృషి చేయాలని సూచించారు. భారీ బహిరంగ సభకు వనపర్తి నియోజకవర్గం నుంచి 40 నుంచి 45 వేల మందిని తరలించేందుకు గ్రామ గ్రామాన నాయకులు కార్యకర్తలు ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దమందడి సింగిల్ విండో మాజీ అధ్యక్షులు సత్య రెడ్డి, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు, సహదేవ్ యాదవ్, మాజీ జెడ్పిటిసి రమేష్ గౌడ్, కౌన్సిలర్ బ్రహ్మం, రాధాకృష్ణ, వెంకటేష్, సర్పంచ్ రాధాకృష్ణ, చిన్నమందడి ఉపసర్పంచ్ శ్రీనివాసులు యాదవ్, ఎండి బాబా, జైపాల్ రెడ్డి, పెద్దమందడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెంటన్న, నాయకులు గట్టు యాదవ్, జనగే మన్నెంకొండ యాదవ్, తిరుపతిరెడ్డి, వెంకటయ్య, దిరాము,ది తిరుపతయాదవ్, దివాకర్, అంబటి రమేష్, శివ యాదవ్, వడ్డె శ్రీనివాసులు వడ్డే వెంకటేష్, వెంకటయ్య, రాఘవేందర్, తిరుపతయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రచారాలే తప్ప పంచాయతీలకు నిధులు లేవు మా గోడువినేవాడు లేడు..: గ్రామ సర్పంచ్ చిట్టిబాబు



మధిర రూరల్ జూలై 14 ప్రజాపాలన ప్రతినిధి మండలం పరిధిలో అనేక గ్రామాల్లో గ్రామపంచాయతీ పరిస్థితి అనేక ఇబ్బందులతో ప్రచారాలు తప్ప పంచాయతీ లకు నిధులు లేవు మా గోడు వినేవాడు లేడుతెలంగాణ ప్రభుత్వం లో గత నెల నుండి గ్రామపంచాయతీలకి నిధులు ఫుల్ అని పేపర్లో టీవీల్లో చెప్తున్నారు కానీ మండల ఆఫీస్ కి వెళ్లి మండల అధికారిని వివరం అడగగా గత ఎనిమిది నెలల నుండి గ్రామపంచాయతీ కు నిధులు ఇచ్చిన దాఖలు లేవు నిధులు వచ్చినవని మాట దానిలో వాస్తవం లేదు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులు కూడా పంచాయతీలకు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతూ... పంచాయితీకి ఉపయోగించని ట్రాక్టర్, అభివృద్ధికి ఉపయోగించుకోవాల్సిన డబ్బులను కూడా అధికారులు ఒత్తిడితో అభివృద్ధి జరగకుండా నిధులు అడ్డుకొని.. ట్రాక్టర్ కిస్తీలకు కరెంట్ బిల్లులకు కేంద్ర గవర్నమెంట్ ఇచ్చే నిధులు కూడా రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీలకు ఇవ్వకుండా వాడుకోవడం జరుగుతుంది. సీజనల్ వ్యాధులు వ్యాపిస్తున్న తరుణంలో వాటిని అడ్డుకోటానికి కూడా నిధులు ఇవ్వడం లేదు. ఇకనైనా ప్రభుత్వం మేల్కొని పంచాయితీకి కి నిధులు ఇచ్చి నట్లైతే పంచాయతీలు బాగుపడుతాయి మీ ప్రజా ప్రతినిధిగా గ్రామ సర్పంచ్ చిట్టిబాబు కోరుతున్నాడు.

## సృజనాత్మకతను వెలికి తీస్తే అద్భుతాలు: ప్రొఫెసర్ ఎం.రాములు




హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి): విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీస్తే అద్భుతాలు సృష్టించగలరని ఉస్మానియ యూనివర్సిటీ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ ఎం రాములు అన్నారు. శుక్రవారం అబిడ్స్ లోని ఆరోరా కాలేజీలో నిర్వహించిన అభివ్యక్తి 2023 టెక్నో మేనేజ్మెంట్ కార్నివాల్ ను కమర్షియల్ ట్యాక్స్ అసిస్టెంట్ కమిషనర్ డాక్టర్ దేవేందర్, యునైటెడ్ హెల్త్ గ్రూప్ ఫైనాన్స్ అడ్వైజర్ వినోద్ కుమార్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థులు అంతర్లీనంగా ఉన్న ప్రతిభను వెలికి తీయడమే ఆధ్యాపకుల విధి అని అన్నారు. ఇష్టమైన కోర్సులను ఎంచుకొని చదువులు కొనసాగిస్తున్న విద్యార్థుల ఆసక్తిని గుర్తించి ఆయా రంగాల్లో ప్రోత్సహిస్తే గొప్ప విజయాలు సాధిస్తారని అన్నారు. నానాటికి అందుబాటులోకి వస్తున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని విద్యార్థులు సొంతం చేసుకోవాలని సూచించారు. రెండు రోజుల పాటు జరగనున్న ఈ కార్నివాల్ లో తొలి రోజు వివిధ కళాశాలల విద్యార్థులకు బిజినెస్ క్విజ్, డీ బగ్గింగ్, ప్రాజెక్టు ప్రకల్ప్ వంటి కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రదోశ్ చంద్ర పట్నాయక్, అధ్యాపకులు ఎస్ విజయ, దీపిక, ఆరిఫా బేగం, అనుదీప్, సుష్మ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## ఆరుట్ల గ్రామానికి వరించిన స్వచ్ఛ సర్వేక్షన్ 2023 పురస్కారం




ఇబ్రహింపట్నం జూలై తేది 14 ప్రజాపాలన ప్రతినిధి: స్వచ్ఛసర్వేక్షణ్ గ్రామీణ2023 అవార్డు లకు ఆరుట్ల గ్రామం నామినేట్ అవుతున్నందున గ్రామం , గ్రామ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ అన్నారు. గ్రే,బ్లాక్ వాటర్ మేనేజ్ మెంట్, తడి పొడీ చెత్తల మేనేజ్ మెంట్ తో గ్రామం పరిశుభ్రంగా ఉంటుందని,అందరూ సమిష్టిగా కృషిచేసి స్వచ్ఛసర్వేక్షణ్ గ్రామీణ2023 అవార్డు ను సాదించాలని సూచించారు. ప్రజల బాగస్వామ్యం లేకుండా అభివృద్ధి అసాధ్యం అని ఆరుట్ల గ్రామ సర్పంచి కొంగర విష్ణు వర్ధన్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆరుట్ల గ్రామ పంచాయతీ కార్యాలయంలో స్వచ్ఛసర్వేక్షణ్ గ్రామీణ2023 కార్యక్రమంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి అధ్యక్షత వహించి మాట్లాడారు. సూచించారు. ఈకార్యక్రమంలో యంపీఓ తేజ్ సింగ్, యంపీటీసి రమేష్, ఉపసర్పంచ్ జంగయ్య , పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్ , ఏపీఓ వీరాంజనేయులు , ఈసీ విమల , టీఏ శేఖర్, మెంబర్లు వెంకటేష్, స్వప్న , మల్లేష్ ,శివ ,యాదయ్య , పాఠశాలల ప్రధానోపాధ్యాయులు , అంగన్వాడీ టీచర్లు, సమభావనసంఘ వీబీకేలు , ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## అఖిలభారత యాదవ మహాసభ అధ్యక్షులుగా గజ్జి ఐలయ్య ప్రధాన కార్యదర్శిగా పొట్టి యాదయ్య ఎన్నిక



ఇబ్రహింపట్నం జూలై తేది 14 ప్రజాపాలన ప్రతినిధిమంచాల మండల అఖిల భారత యాదవ మహాసభ అధ్యక్షులుగా గజ్జి ఐలయ్య యాదవ్ ప్రధాన కార్యదర్శిగా ఒట్టి యాదయ్య యాదవ్ ఎన్నిక యూత్ అధ్యక్షులుగా కస్రమౌని రాజేష్ యాదవ్. ప్రధాన కార్యదర్శిగా దోమ మధు యాదవ్. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బర్ల జగదీష్ యాదవ్ మాట్లాడుతూ యాదవులని రాజకీయరంగంలో ముందంజలో ఉంచాలని యాదవుల బలోపేతంకి ఎల్లవేళల కృషి చేయాలి అని ఈ కమిటీకి సూచన ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కసర ముని మల్లేష్ యాదవ్. బద్దుల బాలరాజు యాదవ్. జనగే పాండు యాదవ్. కసుర ముని మహేందర్ యాదవ్. బూరుగు ఐలేష్ యాదవ్. కస్రముని శ్రీశైలం. బోయిని నరసింహ యాదవ్. బత్తుల కుమార్ యాదవ్. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

## దళితబంధు ప్రక్రియను పారదర్శకత పాటించాలి



ఇబ్రహింపట్నం జూలై తేది 14 ప్రజాపాలన ప్రతినిధి: భారతీయ జనతా పార్టీ దళిత మోర్చా రాష్ట్ర శాఖ పిలుపుమేరకు తుర్కయంజాల్ మున్సిపాలిటీ దళిత మోర్చా ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ బిఆర్ .అంబేద్కర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సెన్సార్ బోర్డ్ సభ్యులు బోసుపల్లి ప్రతాప్ , తుర్కయంజాల్ మున్సిపాలిటీ కౌన్సిలర్ బిజెపి ఫ్లోర్ లీడర్ కరాడి శ్రీలత అనిల్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కల్వకుంట్ల చంద్రశేఖర రావు ముఖ్యమంత్రి దళితులను నయవంచనతో అధికారం చేపట్టిన టిఆర్ఎస్ ప్రభుత్వం అన్ని విధాలుగా మోసాలు చేస్తుందని అణగారిన వర్గాల పైన దాడులు నిత్యం సమాజంలో పాలనలో అన్ని రంగాల్లో నిత్యం వేధింపులు జరుగుతున్నాయని టిఆర్ఎస్ మీనవేషాలు లెక్కబెడుతుందని అలాగే దళితులకు దళిత బందులో ఎంపికలో పక్షపాత వైఖరిని అవలంబిస్తుందని సరైన లబ్ధిదారులను ఎన్నుకోకుండా వారి ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్నారని ఎంపిక ప్రక్రియ పూర్తిగా కలెక్టర్ గారి ఆధ్వర్యంలో నిర్వహించాలని అన్నారు. అలాగే దళిత వృత్తిదారులైన చెప్పులు కుట్టే కార్మికులకు మరియు డప్పు కొట్టే వారికి ఐదువేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. దళితకు వెనుకబడిన వర్గాలకు న్యాయం చేయాలని పక్షంలో భారతీయ జనతా పార్టీ పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తుందని ఈ ఆందోళన కార్యక్రమానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర దళిత మూర్చ సోషల్ మీడియా కన్వీనర్ కొండ్రు పురుషోత్తం , దళిత మోర్చా మున్సిపల్ అధ్యక్షుడు దాసు , యువ మోర్చా తుర్కయంజాల్ మున్సిపాలిటీ అధ్యక్షుడు ఎలిమినేటి నరసింహారెడ్డి , బిజెపి సీనియర్ నాయకులు సామల అల్వాల్ రెడ్డి , తుర్కయంజాల్ మున్సిపాలిటీ సోషల్ మీడియా కన్వీనర్ మల్లెల రమేష్ బాబు , బిజెపి దళిత మోర్చా ప్రధాన కార్యదర్శి నరసింహ , కంభం శివకుమార్ , నల్ల మల్లారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బోనాల పండుగ ఏర్పాట్లకు శ్రీకారం చుట్టిన కార్పొరేటర్ శ్రీవాణి వెంకటరావు



మేడిపల్లి, జూలై 14 (ప్రజాపాలన ప్రతినిధి):తెలంగాణ ఆషాడ మాస బోనాల పండుగ సందర్భంగా అమ్మవారి దేవాలయల దగ్గర భక్తులు ఇబ్బంది పడకుండా గుంతలు ఉన్నచోట సీసీ మరియు బీటీ పనులను పర్యవేక్షిస్తున్న రామంతాపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీ వాణి వెంకటరావు. ఈ కార్యక్రమంలో ఏఈ శ్వేత, వర్క్ ఇన్స్పెక్టర్ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కేసీఆర్ కు ధన్యవాదాలు తెలిపిన మంత్రి నిరంజన్ రెడ్డి



ప్రజాపాలన, వనపర్తి జిల్లా ప్రతినిధి, జులై13: వనపర్తి నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనుల కోసం రాష్ట్ర ప్రభుత్వం గురువారం నిధులు మంజూరు చేసింది. అందులో భాగంగానే బీటీ రోడ్ల నిర్మాణానికి రూ.9.60 కోట్ల నిధులు మంజూరు కాగా మహ్మద్ హుసేన్ పల్లి నుండి నిజలాపూర్ కు 4 కిలోమీటర్ల రహదారికి రూ.3.30 కోట్ల నిధులు మంజూరైనవి. పెబ్బేరు మండలం పాతపల్లి గ్రామం నుండి నాగసానిపల్లి గ్రామానికి 2.10 కిలోమీటర్ల రహదారికి రూ.2.10 కోట్లు, రేవల్లి మండలం నాగపూర్ నుండి గన్యాగులకు 4.60 కిలోమీటర్ల రహదారికి రూ.4.20 కోట్ల నిధులను ప్రభుత్వం మంజూరు చేసింది. నిధులు మంజూరు చేయడంతో మంత్రి నిరంజన్ రెడ్డి హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్, పంచాయత్ రాజ్ శాఖా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావులకు ధన్యవాదాలు తెలిపారు.

## కేసీఆర్ నగర్ సమస్యల పరిష్కారానికి కృషి

**మాజీ మేయర్ బొంతు రామ్మోహన్**



మేడిపల్లి, జూలై14 (ప్రజాపాలన ప్రతినిధి): రామంతాపూర్ డివిజన్లోని కేసీఆర్ నగర్ కాలనీవాసుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హైదరాబాద్ మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ తెలిపారు. కేసీఆర్ నగర్ కాలనీవాసుల ఆహ్వానం మేరకు శుక్రవారం మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ బీఆర్ఎస్ నాయకులతో కలిసి కేసీఆర్ నగర్లో పర్యటించారు. కాలనీవాసులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై చర్చించి, త్వరలోనే వాటిని పరిష్కరించడానికి కృషి చేస్తానని మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ హామీ ఇచ్చారు. అనంతరం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. కేసీఆర్ నగర్లో నిర్మాణంలో ఉన్న వెంకటేశ్వర స్వామి ఆలయ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియొజకవర్గ బీఆర్ఎస్ నాయకులు గంథం నాగేశ్వరావు, మేకల హనుమంత్ రెడ్డి, కాలనీ వాసులు స్వామి, గొలుసుల స్వామి,నాగరాజు,రాంచందర్,చందర్ రాయుడు,యాదగిరి, బాలరాజు, క్రిష్ణయ్య, నగేష్, బీఆర్ఎస్ నాయకులు ఇంద్రసేన రెడ్డి,మధుసూధన్ రెడ్డి,కొప్పు నర్సింగ్ రావు,శంకర్ అన్న,శ్రీకాంత్ గౌడ్, వెంపటి శ్రీను,ఆలే రమేష్ ,ప్రశాంత్ గౌడ్,మనీష్,మధు,రఘు, మహేందర్,సాగర్, రవి,నందు,మల్లేష్,విశాల్,నధిమ్ తదితరులు పాల్గోన్నారు.

**నాగవరప్పడు, సిద్దినెని గూడెం గ్రామాలలో పలు శంకుస్థాపనలకు**

**హాజరైన జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు**



మధిర రూరల్ జులై 14 ప్రజాపాలన ప్రతినిధి మండలంలో పరిధిలో,నాగవరప్పడు, సిద్దినేని గూడెం గ్రామాలలో రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు మంజూరీ చేసిన ప్రతి గ్రామపంచాయితీ 10లక్షలు ఎస్ డి ఎఫ్ నిధులు మంజూరు చేసిన దానిలో భాగంగా ఈ రోజు నాగవరప్పడు గ్రామం లో 10లక్షలు, సిద్దినేని గూడెం గ్రామంలో 10లక్షలు అంచనగల సీసీ రోడ్లకు మండల,స్తానిక ప్రజాప్రతినిధులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ హొదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఫస్ట్ టైం సింగర్ గా విశాల్..



కోలీవుడ్ యాక్షన్ హీరో విశాల్ హీరోగా చేస్తున్న లేటెస్ట్ చిత్రాల్లో ఇంట్రెస్టింగ్ గ్యాంగ్ స్టర్ యాక్షన్ డ్రామా "మార్క్ ఆంథోని" కూడా ఒకటి. దర్శకుడు ఆధిక్ రవిచంద్రన్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రం అయితే రీసెంట్ గానే రిలీజ్ డేట్ ని కూడా ఫిక్స్ చేసుకోగా ఈ సినిమాపై లేటెస్ట్ గా ఇంట్రెస్టింగ్ అప్డేట్ అయితే వచ్చింది. మరి దీనితో ఈ సినిమా కోసం మొట్ట మొదటిసారి అందులోని తెలుగు సాంగ్ ని అయితే విశాల్ ఆలపించడం విశేషం. అదరద మామ అనే సాంగ్ అయితే అయితే విశాల్ లేటెస్ట్ గా పాడగా ఈ న్యూస్ ని తాను షేర్ చేసుకున్నాడు. ఇక ఈ సాంగ్ ఫుల్ సాంగ్ అయితే ఈ జూలై 15న మేకర్స్ రిలీజ్ చేయనున్నారు. అయితే తన కెరీర్ లో ఇన్నేళ్ళలో మొదటి సాంగ్ ని విశాల్ పాడగా ఇది వైరల్ గా మారింది. ఇక ఈ చిత్రానికి అయితే జివి ప్రకాష్ సంగీతం అందించగా ఈ సెప్టెంబర్ 15న వినాయక చవితి కానుకగా సినిమా తెలుగు తమిళ్ భాషల్లో రిలీజ్ కాబోతుంది.

## శ్రీలీల అప్పుడే వాటిని కూడా మొదలు పెట్టనుందట..!



టాలీవుడ్ లో ప్రస్తుతం మోస్ట్ వాంటెడ్ హీరోయిన్ శ్రీలీల అనే విషయం ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఆమె స్టార్ హీరోలు మొదలుకు ని చిన్న హీరోల వరకు ఎంతో మందితో కలిసి నటిస్తున్న విషయం తెల్సిందే. ఇటీవల పూజా హెగ్డే స్థానం లో మహేష్ బాబు గుంటూరు టాకీస్ సినిమా ను సొంతం చేసుకుంది. ఇంతటి క్రేజ్ ను కలిగి ఉన్న ఈ అమ్మడు తీసుకుంటున్న నిర్ణయాలు ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నాయి. ఒక వైపు స్టార్ హీరోల కు జోడీ గా కమర్షియల్ హీరోయిన్ గా వరుస ఆఫర్లు వస్తున్న నేపథ్యం లో మరో వైపు బాలయ్య వంటి సీనియర్ హీరో కు కూతురు పాత్ర లో నటించేందుకు ఓకే చెప్పడం అందరికి షాక్ ఇచ్చింది. అంతే కాకుండా సెకండ్ హీరోయిన్ పాత్ర లకు.. చిన్న హీరో కు జోడీ గా నటించేందుకు గాను ఓకే చెప్పడం విడ్డూరంగా ఉందటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఈ సమయం లోనే శ్రీలీల లేడీ ఓరియెంటెడ్ సినిమా ను చేసేందుకు ఓకే చెప్పిందనే వార్తలు వస్తున్నాయి. సాధారణంగా హీరోయిన్స్ ఆఫర్లు లేని సమయం లో లేదంటే స్టార్ గా ఓ స్థాయికి చేరుకుని చాలా సంవత్సరాలు స్టార్ హీరోల తో సినిమాలు చేసిన తర్వాత లేడీ ఓరియంటెడ్ సినిమాల కు కమిట్ అవుతారు. కానీ అప్పుడే శ్రీ లీల లేడీ ఓరియంటెడ్ సినిమా ను మొదలు పెట్టింది. ప్రముఖ ఫిల్మ్ మేకర్ సింగీతం శ్రీనివాసరావు దర్శకత్వం లో శ్రీలీల ఒక లేడీ ఓరియంటెడ్ సినిమా ను చేసేందుకు కమిట్ అయ్యిందట. ప్రస్తుతం స్క్రిప్ట్ వర్క్ జరుగుతుందని... సింగీతం వారు చెప్పిన స్టోరీ లైన్ తెగ నచ్చిన ఆమె హీరోయిన్ గా నటించేందుకు ఓకే చెప్పిందని సమాచారం అందుతోంది. ఒక వైపు స్టార్ హీరోల సినిమా ల్లో కమర్షియల్ హీరోయిన్ గా అందాల ఆరబోత చేస్తూ దూసుకు పోతున్న ఈమె ఈ సమయం లోనే లేడీ ఓరియంటెడ్ సినిమా ను చేయడం ను అభిమానులు మిశ్రమంగా స్పందిస్తున్నారు. హీరోయిన్ గా శ్రీలీల ముందు ముందు మరింతగా స్టార్ డమ్ సొంతం చేసుకోవడానికి సింగీతం శ్రీనివాసరావు సినిమా ఉపయోగపడే అవకాశాలు ఉన్నాయని కొందరు సినీ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## నాని 'హాయ్ నాన్న' ఫస్ట్ గింప్స్ కి సూపర్ రెస్పాన్స్




నాచురల్ స్టార్ నాని హీరోగా యువ దర్శకుడు శౌర్యూవ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న లేటెస్ట్ మూవీ హాయ్ నాన్న. సీతారామం ఫేమ్ మృణాల్ ఠాకూర్ హీరోయిన్ గా నటిస్తున్న ఈ మూవీలో నాని కూతురుగా బేబి కైరా ఖన్నా నటిస్తోంది. ఈ సినిమాను వైరా ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై మోహన్ చెరుకూరి, డాక్టర్ విజేందర్ రెడ్డి తీగల, మూర్తి కేఎస్ గ్రాండ్ గా నిర్మిస్తున్నారు. మలయాళ చిత్ర పరిశ్రమకు చెందిన హెశమ్ అబ్దుల్ వహబ్ సంగీతం అందిస్తున్న ఈ సినిమా డిసెంబర్ 21న విడుదల కానుంది. అలానే ఈ సినిమాని తెలుగుతో పాటు తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో విడుదల చేయనున్నారు. విషయం ఏమిటంటే నేడు ఈ మూవీ యొక్క టైటిల్ ఫస్ట్ గ్లింప్స్ ని విడుదల చేసారు మేకర్స్. కాగా ఈ గ్లింప్స్ ఇప్పటికే 3 మిలియన్ కి పైగా వ్యూస్ ని సొంతం చేసుకుని ఆడియన్స్ లో మంచి క్రేజ్ తో కొనసాగుతోంది. మరి అందరిలో బాగా హైప్ ఏర్పరిచిన హాయ్ నాన్న మూవీ రిలీజ్ తరువాత ఎంత మేర సక్సెస్ అందుకుంటుందో చూడాలి.

## 'బేబీ' పై రౌడీకి భలే నమ్మకం



ఆనంద్ దేవరకొండ.. వైష్ణవి.. విరాజ్ ముఖ్య పాత్రల్లో నటించిన 'బేబీ' సినిమా నేడు ప్రేక్షకుల ముందుకు వచ్చింది. జూనియర్ రౌడీ స్టార్ ఆనంద్ దేవరకొండ 'బేబీ' సినిమా ప్రమోషన్స్ లో ఎక్కడ చూడా రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ కనిపించడం లేదు ఏంటో అంటూ మీడియా లో అభిమానుల్లో చర్చ జరిగిన విషయం తెల్సిందే. ఎట్టకేల కు రౌడీ స్టార్ కనిపించాడు. నిన్న ఈ సినిమా ప్రీ మియర్ షో ను ప్రసాద్ మల్టీ ప్లెక్స్ లో వేయడం జరిగింది. చిత్ర యూనిట్ సభ్యుల తో పాటు రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ ప్రీమియర్ షో కి హాజరు అయ్యాడు. షో పూర్తి అయిన తర్వాత సినిమా గురించి స్పందించేందుకు నిరాకరించాడు. ప్రస్తుతానికి సినిమా గురించి ఏమీ చెప్పను... కానీ నటీ నటులు నన్ను ఏడిపించారు అంటూ కామెంట్ చేశాడు. సినిమా గురించి మూడు నాలుగు రోజుల తర్వాత మాట్లాడుతా ను అన్నట్లుగా రౌడీ స్టార్ పేర్కొన్నాడు. సినిమా ఎలాగూ సూపర్ హిట్ అవ్వడం ఖాయం.. మూడు నాలుగు రోజుల తర్వాత భారీ ఎత్తున ఒక సక్సెస్ మీట్ ను ఏర్పాటు చేస్తారు అప్పుడు మాట్లాడుతా ను అన్నట్లుగా విజయ్ దేవరకొండ వ్యాఖ్యలు ఉన్నాయి అంటూ సోషల్ మీడియా లో కొందరు చర్చించుకుంటున్నారు. ఈసారి తమ్ముడు ఆనంద్ దేవరకొండ బేబీ సినిమాతో యూత్ తో పాటు అన్ని వర్గాల వారి ని కూడా ఆకట్టుకుంటాడు అనే నమ్మకంతో విజయ్ దేవరకొండ ఉన్నట్లుగా ఆయన మాటల ను చూస్తే అర్థం అవుతుంది. ఇప్పటికే ప్రీమియర్ షో టాక్ పాజిటివ్ గా ఉండటంతో రెగ్యులర్ ప్రేక్షకుల నుండి ఎలాంటి స్పందన వస్తుందా అనేది అందరి లో ఆసక్తి రేకెత్తిస్తోంది. బేబీ సినిమా లో ఒక విభిన్నమైన ప్రేమ కథ ను చూపించబోతున్నారు. యూత్ ఆడియన్స్ కచ్చితంగా ఈ ప్రేమ కథ కు కనెక్ట్ అవుతారు అంటూ దర్శక నిర్మాతలు చాలా నమ్మకంగా ప్రమోషన్ కార్యక్రమాల్లో చెప్పారు. ఇక ఆనంద్ దేవరకొండ ఈ సినిమా లో నటుడిగా మరింత మంచి పేరు దక్కించుకుంటాడనే నమ్మకం వ్యక్తం అవుతోంది. మరికొన్ని గంటల్లో సినిమా పూర్తి రివ్యూలు వచ్చే అవకాశాలు ఉన్నాయి.

## ఓపెన్ హైమర్ చూశాక దిగ్భ్రాంతికి గురయ్యాను



"సిలియన్ మర్ఫీ మహదాద్భుత నటప్రదర్శన.. గొప్ప స్థాయిలో ఒక పాత్రపై అధ్యయనం... ఒక చారిత్రక డ్రామాని తెరకెక్కించిన తీరు అసాధారణం. స్పష్టంగా నోలన్ సెన్సిబిలిటీస్ తో తెరకెక్కిన ఈ సినిమా చూస్తున్నంతసేపూ టెన్షన్ ... స్ట్రక్చర్.. సెన్స్ ఆఫ్ స్కేల్.. ఆశ్చర్యపరిచే సౌండ్ డిజైన్ విశేషమైన విజువల్స్... వావ్ అనిపిస్తాయి...". ఇదీ 'ఇన్సెప్షన్' ఫేం క్రిస్టోఫర్ నోలాన్ దర్శకత్వం వహించి 'ఓప్పెన్ హైమర్' పై ఒక విదేశీ సమీక్షకుని ముందస్తు రివ్యూ. అణుబాంబ్ తయారీ విస్పోటన విధ్వంశం నేపథ్యంలో అమెరికన్ న్యూక్లియర్ సైంటిస్ట్ ఓప్పెన్ హైమర్ జీవితకథను తెరపై ఆవిష్కరించారు నోలాన్. ఈనెల 21న భారతదేశం సహా ప్రపంచవ్యాప్తంగా ఈ చిత్రం విడుదలకు సిద్ధమవుతోంది. అణుబాంబ్ సృష్టికర్త రాబర్ట్ ఓపెన్ హైమర్ లైఫ్ జర్నీలో ఎన్నో విశేషాలను నాటి రాజకీయాలను తెరపై ఆవిష్కరించగా ఆ పాత్రకు సిసిలియన్ మర్ఫీ ప్రాణం పోసారని పలువురు విదేశీయులు (నెటిజనులు) ట్విట్టర్ లో సమీక్షించారు. ఇక ఈ సినిమాకి సౌండ్ డిజైన్.. నేపథ్య సంగీతం మరో లెవల్ అని కీర్తిస్తున్నారు. అలాగే సినిమాలో ఒక కీలక పాత్రలో ఎమిలీ బ్లంట్ పెర్ఫామెన్స్ కి ముగ్ధులైపోవడం ఖాయమని సమీక్షించారు.


ముఖ్యంగా తొలి రెండు గంటలు సినిమా హృదయాలకు హత్తుకుంటుందని చివరి 60 నిమిషాల్ని ప్రేక్షకులు అంగీకరించలేని రీతిలో నోలాన్ తెరకెక్కించారని కూడా కొందరు విమర్శకులు సమీక్షించారు. అయితే నోలాన్ మార్క్ సినిమా ఆద్యంతం హైలైట్ గా కనిపిస్తుందని ప్రశంసలు కురిపించారు. ఇదేమీ 'మిషన్ ఇంపాజిబుల్ - డెడ్ రికనింగ్' తరహాలో భారీ స్టంట్స్ యాక్షన్ అడ్వెంచర్స్ ఉన్న సినిమా కాదు. ఇది కేవలం ఒక బయోపిక్. సైంటిస్ట్ జీవితకథతో తెరకెక్కిన సినిమా. ఇందులో సుదీర్ఘమైన సంభాషణలు వాటిలో డెప్త్ అర్థం చేసుకున్నవారికి ఈ సినిమా కథ బాగా కనెక్ట్ అవుతుందని ఎలాంటి కాంప్లికేషన్స్ లేకుండా టెనెట్ లా కన్ఫ్యూజన్ లేని స్క్రీన్ ప్లేతో సామాన్యులకు కూడా అర్థమయ్యేలా ఓపెన్ హైమర్ ని నోలాన్ తెరకెక్కించారని విమర్శకులు అంటున్నారు. ఓపెన్ హైమర్ నటులు ఎమిలీ బ్లంట్ -ఫ్లోరెన్స్ పగ్ లండన్ లో జరిగిన ప్రీమియర్ కి అటెండయ్యారు.

## నిలిచిపోయిన శివ కార్తికేయన్ సినిమా రిలీజ్.!




కోలీవుడ్ యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో అలాగే తన స్వయం కృషితో అయితే మంచి స్టార్ గా ఎదిగిన నటుడు శివ కార్తికేయన్. మరి గత ఏడాది "ప్రిన్స్" గా తెలుగు ఆడియెన్స్ ని కూడా అలరించిన తాను లేటెస్ట్ గా చేసిన ఇంటెన్స్ యాక్షన్ థ్రిల్లర్ డ్రామానే "మహా వీరుడు". దర్శకుడు మడోనే అశ్విన్ తెరకెక్కించగా తెలుగు సహా తమిళ్ రిలీజ్ కి ఈ చిత్రం వచ్చింది. అయితే అన్ని కరెక్ట్ గానే ఉన్నప్పటికీ మన తెలుగు రిలీజ్ సహా ఇపుడు యూఎస్ లో తెలుగు మరియు తమిళ్ రిలీజ్ అయితే నిలిచిపోయినట్టుగా షాకింగ్ వార్త బయటకి వచ్చింది. అయితే ఇందుకు కారణం ఇంకా కంటెంట్ డెలివరీ కాకపోవడమే అని తెలుస్తుంది. దీనితో తెలుగు సహా యూఎస్ లో ఈ చిత్రం అయితే నిలిచిపోయింది. మరి అన్నీ కరెక్ట్ చేసి మేకర్స్ త్వరలోనే రిలీజ్ చేయనున్నారు. ఇక ఈ చిత్రానికి శాంతి టాకీస్ వారు అయితే నిర్మాణం వహించారు.


జై భీమ్




రిజర్వేషన్స్ కావాలా....?
జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కావాలా....?

ఆలోచించండి!

- 1951 లో ఇండియా జనాభ 37 కోట్లు
- 2021 ఇండియా జనాభా 139 కోట్లు
- 2016 లెక్కల ప్రకారం నేషనల్ శాంపిల్ సర్వే (NSSO) వారు కులాల జనాభా నిష్పతి BC 41%, SC 20%, ST 9%, OC 30%
- ప్రస్తుతం అనుభవిస్తున్న రిజర్వేషన్స్ BC 27%, SC 15.5%, ST 7.5%, OC 50%

ఆలోచించండి!

రిజర్వేషన్ కావాలా? రిప్రజెంటేషన్ కావాలా?
జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్స్ కావాలని ప్రతిపాదిస్తుంది
పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి


Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989